"ఆల్విన్స్" రిఫ్రిజిరేటర్లు రెడీ స్టాకునుండి దొరుకును
" ఫ్రెస్టిజ్‌కోల్డు 6.25 c.ft ధర రూ. 1500
" రిఫ్రిజిరేటర్లు 4.4 c ft ధర రూ. 1090 (పన్నులు అదనం)
" " 9 c.ft ధర రూ. 1850
"యకేర్" ఏయిరికండిషనర్లు 1 & 1½ టన్ను కెపాసిటీలో
"యకూలర్" వాటరుకూలర్లు, రెడిస్టాకునుండి దొరుకును.
స్పేరుపార్టులు మావద్ద దొరుకును, సర్వీసు మా ప్రత్యేకత.
డిస్ట్రిబ్యూటర్లు :— ఫోన్ నెం. 498
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్,
(H O) రాజగోపాలచారి వీధి, విజయవాడ-2.
బ్రాంచీలు : — గుంటూరు, నెల్లూరు మరియు కాకినాడ.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

# ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 315

కవిరాజీయన్.యన్.సేన్ & కంపెనీలో
కలకత్తాలో తయారు చేయబడిన ప్రత్యేకమైన
ఆరోకామృత
కవిరాజీయన్.యన్.సేన్ & కంపెనీ కలకత్తా.
ఆక్సిట్రేడ్ ఏజన్సీస్ విజయవాడ.

విజయవాడ, సోమవారం 21-2-1966 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 10 పైసలు

# విశ్వవిద్యాలయాలపై ప్రభుత్వ ఆధిపత్యానికి వీలుకల్పించే క్లాజుకు స్వస్తి

## కొత్త చట్టంలో మార్పులకు శాసనసభ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం

### పూర్వపు చట్టంలో 8వ సెక్షన్ కూడా సవరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 20 :

1966 విశ్వ విద్యాలయాల సవరణ చట్టంలో "విశ్వ విద్యాలయాలకు ప్రభుత్వం ఆదేశాలు" అనే క్లాజును, యిప్పుడు ఆ చట్టాన్ని సవరించడంద్వారా తొలగిస్తారు అనుబంధ కళాశాలల, అధ్యాపకుల సర్వీసు నిబంధనల విషయంలో ఆదేశాలను జారీచేసే అధికారాన్ని ప్రభుత్వానికియిస్తూ పాత చట్టంలోని ఎనిమిదవ భాగాన్ని కూడా సవరించనున్నారు.

విశ్వవిద్యాలయాల చట్టం ఖచ్చితంగా అమలులోకి వచ్చే తేదీని తెలియజేసే క్లాజు కూడా క్రొత్త సవరణలో భాగంగా ఉంటుంది.

సవరణ చట్టంలోని "విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం ఆదేశాలు" అనే క్లాజు తీవ్ర విమర్శకు గురి అయిన విషయం విదితమే.

కాంగ్రెస్ శాసన సభాపక్షం నేడు యిక్కడ సమావేశమైనప్పుడు పై విషయాలన్నీ చర్చకు వచ్చాయి. పార్టీ ప్రతినిధి ఒకరు ఈ సమావేశానంతరము విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం చట్టంగా రూపొందిన సవరణ బిల్లులను అమలుజరపటానికి అవసరమైన తగు సవరణలను తీసుకునే విషయాన్ని పరిశీలించే అధికారాన్ని ముఖ్యమంత్రికి ఇవ్వటం జరిగిందన్నారు.

ఆహార సమస్యను గురించికూడా చర్చ జరిగిందని, ఆయన చెప్పారు. రైతులపై లెవీ రద్దుచేసినందుకు సభ్యులందరూ హర్షం వెలిబుచ్చారని ఆయన తెలిపారు.

పట్టణ, గ్రామస్థాయిలో ఆహారధాన్యాల పంపిణీని గురించి సలహాలు ఇచ్చేందుకుగాను జిల్లాస్థాయిలో సలహాసంఘాలు ఏర్పాటు చేయడానికి సమావేశములో నిర్ణయించారని ఆయన చెప్పారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిర్యాణానికి సమావేశం తన సంతాపాన్ని వ్యక్తంచేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

## సముద్రజలాలపై పాక్ హక్కు విస్తరణ

### అయూబ్ ప్రకటన

రావల్పిండి, ఫిబ్రవరి 20

తన కోస్తాతీరం పొడవునా 112 మైళ్ళ వరకు జలాలపై తనకు హక్కుకలదని పాకిస్తాన్ నిన్న పేర్కొంటూ సముద్రంలో చేపల వేటకు తన ఏరినిలిని మూడు మైళ్ళ నుంచి 12 మైళ్ళకు విస్తరించింది.

పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ నేడొక ప్రకటన జారీ చేస్తూ, పాకిస్తాన్‌కు 12 మైళ్ల పరిధిలో చేపలు వేటాడే హక్కు కలదని, ఈ పరిమితికి 100 మైళ్ల లోపున చేపల వేట కార్యక్రమాలను క్రమబద్ధం చేయ గలదని పేర్కొన్నారు.

నిబంధనమైళ్ల మండలంలో విచక్షణా రహితంగా చేపల వేట జరుగకుండా పరిరక్షించేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం చర్యలు తీసుకోడానికి ఈ విషయంలో అవకాశమిస్తుంది. అంతర్జాతీయ ఒప్పందం మేరకు పాకిస్తాన్‌కు ఈ అధికారము సంక్రమించినట్టు ఈ ఉత్తర్వు తెలిపింది.

## అధికార భాషా బిల్లు

### శాసనసభలో ప్రస్తుత సమావేశంలోనే ప్రతిపాదన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : రాష్ట్రములో తెలుగును అధికారభాషగా చేసే బిల్లును శాసనసభ ప్రస్తుత (బడ్జెట్) సమావేశంలోనే ప్రవేశపెడతారు.

కాంగ్రెసు శాసనసభా పక్షం ప్రతినిధి ఒకరు ఈ విషయాన్ని నేడిక్కడ విలేఖరులకు తెలియజేస్తూ, అధికారభాషా బిల్లులోఉన్నదాని ఏ విధంగా పొందుపరచాలన్న విషయం ఒకటే ఖరారు కావలసి ఉన్నదన్నారు.

—:o:—

## దేశవ్యాప్తంగా పన్నులతగ్గింపు దినం

### ఢిల్లీ సభలో నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : దేశంలో పన్నులు విపరీతంగా పెరుగుతున్నందుకు నేడిక్కడ జరిగిన పౌరసభలో తీవ్ర నిరసన తెలియజేశారు.

ఈ సభను స్వతంత్రపార్టీ ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా "పన్ను తగ్గింపు దినం" జరపాలని ఈ సభలో నిశ్చయించారు.

ఈ సభకు శ్రీ ఎం. రత్నస్వామి అధ్యక్షత వహించారు. పాగ్లసెంటు సభ్యులు శ్రీయుతులు రంగా, దండేకర్, దయాభాయ్ పటేల్ ప్రసంగించారు.

—:o:—

## ఉత్తర సముద్రంలో రెండు నౌకలు ఢీ

ఎడ్డెన్‌స్టబ్బిసుజర్మనీ, ఫిబ్రవరి 20 : నార్వేకు చెందిన ఆనేమ్రెల్డ్‌బ్రాబస్ అనే టాంకర్ నౌక, బ్రిటన్‌కు చెందిన సెంట్ లాండ్స్ అనే నౌక నేటి ఉదయం ఉత్తర సముద్రంలో ఢీకొన్నాయి. పొగమంచు దట్టంగా ఉన్న సమయంలో ఈ ప్రమాదం సంభవించింది.

బ్రిటిష్ నౌక మునిగిపోతోందని, నార్వే నౌక తగులబడిపోతోందని వార్తలు వచ్చాయి. నౌకా సిబ్బందిని రక్షించడం జరిగింది.




## చైనాముప్పు: అయూబ్ అంగీకారం

### అమెరికా ఉపాధ్యక్షుడు హంఫ్రీ కరాచీలో నచ్చచెప్పినట్టువార్త

న్యూయార్క్, ఫిబ్రవరి 20:

భారత, పాకిస్తాన్‌లు రెండింటికీ కమ్యూనిస్టు చైనా సమిష్టి శత్రువనే విషయం అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ చేత అమెరికా ఉపాధ్యక్షుడు హంఫ్రీ ఇటీవల జరిపిన చర్చలలో ఒప్పించినట్లు తెలుస్తున్నది. ఆ శత్రువును అదుపులో పెట్టడానికై వియత్నాంతో అమెరికా పోరాడుతున్నదని భారత్, పాక్ ప్రభుత్వాధి నేతలకు హంఫ్రీ గట్టిగా నచ్చచెప్పారు

వియత్నాంలో అమెరికా విధానాలను భారతీయ పత్రికలు దుయ్యబట్టినందుటం పట్ల ఉపాధ్యక్షుడు హంఫ్రీ భారతప్రధాని ఇందిరాగాంధికి ఆక్షేపణ తెలిపారని, దానిపై ఆమె హామీ ఇచ్చారనీ ఇక్కడి పత్రికలు ప్రచురితమైన వార్తలవల్ల తెలుస్తున్నది.

భారతదేశానికి వాగ్దానం చేసిన 10 కోట్ల డాలర్ల ఋణం విషయంలో నిరాడంబరమైన షరతులేమీ అమెరికా సెనెట్ విదేశవ్యవహారాల సంఘంసమావేశంలో డీన్ రస్క్ మొన్న ప్రకటించారు. హంఫ్రీవెంట ప్రస్తుత పర్యటనలో పార్లమెంటున్న న్యూయార్క్‌టైమ్స్ విలేఖరి కాన్‌బెర్రానుంచి పంపిన వార్తలో అలాంటి షరతులున్నట్లు పేర్కొన్నాడు. అమెరికా సహాయం కొనసాగించటానికి కొన్ని ముఖ్యఅంశాలను గట్టిగా పాటించటం అవసరమని భారత్, పాకిస్తాన్ అనుకు హంఫ్రీ అంగీకరింపచేసినట్లు కూడా పేర్కొంటూ ఆ షరతులను ఆ విలేఖరి వెల్లడించారు.

వ్యవసాయోత్పత్తి విషయంలో భారత్ పాకిస్తాన్‌లు ఇలోధికంగా స్వయంకృషికి పూనుకోవాలని ప్రోత్సాహించటం కాక అమెరికా కొన్ని రాజకీయ షరతులు విధించింది.

భారత్, పాకిస్తాన్‌లు రెండింటికీ కమ్యూనిస్టుచైనా ప్రధానశత్రువనీ ఆసియాలో శాంతి ప్రమాదకారి అనీ ఆ శత్రువును అరికట్టడానికే వియత్నాంతో అమెరికా పోరాడుతున్నదనీ గుర్తించటం అమెరికా అధిక సహాయం కొనసాగింపుకు షరతుగా హంఫ్రీ తెలిపినట్లు ఆ విలేఖరి పేర్కొన్నారు.

'దక్షిణ వియత్నాంలో అమెరికా చర్యలను, భారతీయ పత్రికలు తీవ్రంగా ఖండిస్తూండగా, భారత్‌కు కోట్లాది డాలర్ల సహాయాన్ని గుమ్మరించాలని పార్లమెంటును అధ్యక్షుడు జాన్సన్ కోరజాలరని ప్రధాని ఇందిరాగాంధికి ఉపాధ్యక్షుడు హంఫ్రీ తెలిపారు.

"వియత్నాం సమస్యపై బాహాటంగా పత్రికా ప్రకటనలు చేయవలదని, లోపాయికారిగా చర్యలవర్గాలకు అభిప్రాయాలను తెలుపవలసిందని మంత్రివర్గ సభ్యులను ప్రధాని ఇందిరాగాంధి ఆదేశించినట్లు ఉపాధ్యక్షుడు హంఫ్రీకి తెలిపారు.

కమ్యూనిస్టు చైనావల్లనే ప్రధానంగా ముప్పు ఏర్పడిందనీ భారత్ నిశ్చితాభిప్రాయాన్ని హంఫ్రీకి తెలిపారు.

కమ్యూనిస్టు చైనా సైనిక పాటవం, చైనానిక బలం గురించి వాషింగ్టన్ వర్గాలకు తెలిసిందానికన్న అదనంగా క్రొత్త సమాచారాన్ని భారత సైన్యాధికారులు హంఫ్రీ వెంట వచ్చిన అమెరికన్ బృందానికి తెలిపారు.

అమెరికాకన్నట్లు చైనాను అదుపులో పెట్టటానికై అమెరికా చేస్తున్న దుస్సాహసాన్ని పాకిస్తాన్ సానుభూతి విషయమైన అయూబ్ ఖాన్ హామీలను ఉపాధ్యక్షుడు హంఫ్రీ పొందారు.

కమ్యూనిస్టు చైనాకన్నా భారత్ అమెకు ముప్పుచేసునే ఆందోళనను అయూబ్‌ఖాన్ ఇంకా వ్యక్తపరుస్తూండటం హంఫ్రీని వ్యాకులపరచింది. జడ్జెట్‌లో భారతప్రభుత్వం 20 కోట్లడాలర్ల లోటేనని, అని పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఉద్దేశించింది కాదని భారతీయ సైన్యాధికారులు హంఫ్రీకి వివరించారు. ఆ హామీలను హంఫ్రీ కరాచీనిర్వాహకులకు తెలియచేసినట్లు కూడా ఆ విలేఖరి తన వార్తలో పేర్కొన్నారు.

## అమెరికా హెలికాప్టర్ కేంద్రంపై గెరిల్లాలదాడి

### ప్రపంచంలోకెల్లా పెద్దదైన స్థావరంపై శతఘ్ని వర్షం: నష్టం స్వల్పమట

సైగాన్, ఫిబ్రవరి 20 :

దేశంలోని వివిధ ప్రాంతాలలో వున్న దక్షిణ వియత్నాం ప్రభుత్వ స్థావరాలు, అమెరికన్ స్థావరాలపై జరుపుతున్న దాడులలో భాగంగా వియత్‌కాంగ్ గెరిల్లాలు నేడు ప్రపంచంలో కెల్ల పెద్ద హెలికాప్టర్ స్థావరంపై శతఘ్ని వర్షం కురిపించినవి.

సైగాన్‌కు ఈశాన్యంగా 430 కిలోమీటర్ల దూరం ఉన్న ఆంఖేవద్ద అమెరికాకు చెందిన ప్రధాన విమాన స్థావరంపై వియత్‌కాంగ్‌లు శతఘ్నులతో దాడి జరపగా ఈ స్థావరానికి స్వల్పంగా నష్టం కలిగిందని, కొద్దిమంది పౌరులు చనిపోవాలని అమెరికన్ ప్రతినిధి ఇక్కడ చెప్పారు.

ప్రధాన హెలికాప్టర్ స్థావరంపై 80 శతఘ్ని గుండ్లు పేల్చగా చాలా విమానాలు దెబ్బతిన్నవని సైనికవర్గాల వారు చెప్పారు.

ఆంఖే స్థావరంలో సామాన్యంగా 400 హెలికాప్టర్లు ఉంటాయి. అయితే ఇప్పుడు పగం విమానాలు ఉత్తరంగా 65 కిలోమీటర్ల దూరంలో ఉన్నవి. నేటి ఉదయం ప్రారంభమైన ఈ శతఘ్ని దాడి సందర్భంలో ఏడు గురు పౌరులు మరణించారు.

ఫ్లా, ఫిబ్రవరి 20 : వియత్‌కాంగ్ గెరిల్లాలు తక్షిణ వియత్నాం ఉత్తర విభాగంలో డానాంగ్, క్యూల మధ్య అయిదు వంతెనలను ప్రేల్చివేసి, రైళ్ల రాకపోకలకు అవరోధం కలిగించినట్టు సైనిక ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

### వియత్నాంలో శాంతి సాధనకు ఘనా కృషి

అక్రా, ఫిబ్రవరి 20 : వియత్నాంలో శాంతి సాధన కోసం రాగల కొద్ది రోజులలో ఘనా కొత్త ప్రచారం ప్రారంభించ గలదని ఘనా డైలీ గెజెట్ నేడిక్కడ ప్రకటించింది.

ఈ వివాదంతో సంబంధం ఉన్న వివిధ వర్గాల వాయకులలో ఉన్నత స్థాయిని సంప్రదింపుల రూపంలో ఈ ప్రచారం ప్రారంభం కాగలదని ఆ పత్రిక వ్రాసింది.

## వియత్నాంలో శాంతిసాధన

### భారత్ సముముఖత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: వియత్నాం సమస్యలో శాంతియుత పరిష్కారం సాధించటానికి భారతదేశం తోడ్పడేందుకు సుముఖంగా ఉన్నది.

వియత్నాంలో శాంతి సాధనకై భారతదేశం ఎంతో అతృత కనబరుస్తున్నదనీ, దానికై తోడ్పడడానికి సిద్ధంగా ఉన్నదనీ, గతవారం ఢిల్లీలో అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ హంఫ్రీ జరిపిన చర్చలపై అమెరికా రాయబార కార్యాలయం ఒక ప్రకటన జారీచేస్తూ పేర్కొన్నది.

హనోయ్‌పై ప్రస్తుతం కమ్యూనిస్టు చైనా ప్రభావం ఎక్కువగా ఉన్నది. హనోయ్‌కి, భారత్‌కు సంబంధాలు పరిమితంగా మాత్రమే ఉన్నాయి అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

దక్షిణ వియత్నాంలో తమకు సహాయం చేయమని శ్రీ హంఫ్రీ భారత్‌నుగాని, పాకిస్తాన్‌నుగాని కోరలేదు. అయితే దక్షిణ వియత్నాంకు సాంకేతిక వైద్యసహాయంవంటి మానవతా సహాయం అవసరము అని శ్రీ హంఫ్రీ పేర్కొన్నట్లు ఆ ప్రకటనలో వివరించారు.

న్యూఢిల్లీలో శ్రీ హంఫ్రీ జరిపిన చర్చలపై పత్రికలలో వచ్చిన వివిధ వార్తలవలన కలిగిన అపోహలను తొలగించేందుకే ఈ ప్రకటన జారీచేయవలసి వచ్చిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

—:o:—

## "భారత్‌పక్షాన ప్రమాదంలేదు"

### శ్రీ సుబ్రహ్మణ్యం స్పష్టీకరణ: విదేశ పత్రికలు ప్రచురిస్తున్న భీకరహెచ్చరికలు ఖండన

వాషింగ్టన్, ఫిబ్రవరి 20 :

దేశంలో కిరువుకాని ఆకలి మరణాలుకాని ఉండవని దేశ విశ్వాసమని కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడిక్కడ ప్రకటించారు

భారత్‌లో ఈ ఏడాది కోటిమంది ఆకలితో మరణిస్తారని అమెరికన్ పత్రికలలోవచ్చిన వార్తలు భయోత్పాతాన్ని వ్యాపింపచేయడానికే ఉద్దేశించినవనీ ఆయన పేర్కొంటూ. ఇటువంటి ప్రచారాన్ని అరికట్టాలని తాను ఇటీవల రాయబారుల సమావేశంలో స్పష్టం చేశానని తెలిపారు.

శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆహార రంగంలో ప్రస్తుతం హీన పరిస్థితి గత 70 సంవత్సరాల కాలంలో ఎన్నడూ ఏర్పడలేదని అన్నారు. దిగుమతులను పెంపొందించడం ద్వారాను, మార్కెట్‌లోకి ఎక్కువ నిల్వలు విడుదల చేయడం ద్వారాను పరిస్థితిని అదుపులోకి తేగలమనే నమ్మకం తనకు కలదని అన్నారు.

ఆహార పదార్థాల దిగుమతులను పెంపొందించడం ద్వారాను, నిల్వలు పెంపొందించడం ద్వారాను రానున్న మాసాలలో క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధపడుతున్నదని ఆయన చెప్పారు. ప్రస్తుత మాసంలో ఇప్పటికే ఎనిమిది లక్షల టన్నుల గోధుమలు పంపిణీ చేయడం జరిగిందనీ, మార్చి నెలలో అయిదు లక్షల టన్నులు విడుదల చేస్తామని, ఇంత పెద్ద ఎత్తున నిల్వలు విడుదల చేయడం వల్ల మార్కెట్‌లో ధరలు లగ్గ గలవని ఆయన చెప్పారు.

దేశంలో ఏ ప్రాంతంలోనైనా ప్రస్తుత రేషన్ పరిమాణం తగ్గించడం అవసరమని తాను అనుకోవడంలేదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

మండలాల ఆంక్షలను కనుక తాను తొలగించినట్లయితే అది చాల బాధ్యతా రహితమైన చర్య కాగలదని, ముఖ్యంగా ఎంట మధ్యకాలంలో ఆహార ధాన్యాల సేకరణ కార్య

(మిగతా 3వ పేజీలో)

## స్వతంత్రపార్టీ రద్దుకు రాజాజీ పరతు

మద్రాసు, ఫిబ్రవరి 20 : ప్రభుత్వం కనుక పన్నుల భారాన్ని నూటికి 50 వంతులను తగ్గించేసినట్లయితే తమ పార్టీని రద్దుచేయగలమని, తమ పార్టీవారిని కాంగ్రెసులో చేరిపోవలసిందిగా కోరగలమని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలచారి నేడిక్కడ ప్రకటించారు.

అధిక పన్నుల వ్యతిరేక దినం సందర్భంగా ఏర్పాటయిన సభలో శ్రీ రాజగోపాలాచారి ప్రసంగిస్తూ, ప్రభుత్వం తన సవాలును ఆమోదించినట్లయితే, పన్నులభారం తగ్గించేందుకు అవసరమైన పథకాలను రూపొందించే నిపుణులను తాను పంపగలనని చెప్పారు.

—:o:—

## శ్రీమతి ఇందిరాగాంధీతో హంగరీ ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : హంగరీ ప్రధానమంత్రి శ్రీ న్యూలాక్లాయ్ నేటి సాయంకాలం ఇక్కడ భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని 45 నిముషాలసేపు చర్చలు జరిపారు.

## "ఎస్. జి. ఓలకు డి. ఏ. పెంపు సాధ్యంకాదు"

### ముఖ్యమంత్రి ప్రకటన: సిబ్బంది బెదరింపును ఎదుర్కొనడానికి ప్రభుత్వం సంసిద్ధత

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 20 :

రాష్ట్ర ప్రభుత్వం సిబ్బందికి కరవు భత్యాన్ని హెచ్చించడం సాధ్యంకాదని, ఎస్. జి. ఓల బెదరింపును ఎదుర్కొనడానికి ప్రభుత్వం సిద్ధంగావుందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు కాంగ్రెసు శాసన సభాపక్షం సమావేశంలో స్పష్టం చేసినట్లు తెలియవచ్చింది

కరువుభత్యాన్ని పెంచవలసినదిగా ఎస్.జి.ఓలు చేస్తున్న విజ్ఞప్తిని గురించి ఒక సభ్యుడు ప్రస్తావించినట్లు తెలిసింది.

దానిపై ప్రభుత్వం సాధక బాధకాలను ముఖ్యమంత్రి వివరించారు. కరువుభత్యాన్ని పెంచడంతో రాష్ట్రప్రభుత్వం అశక్తతలో ఉన్నదని ఆయనచెప్పారు. ఎస్.జి.ఓల కోర్కెను ఆమోదించినట్లయితే రాష్ట్రప్రభుత్వానికి అదనంగా ఆరుకోట్ల రూపాయలుఖర్చు కాగలదనీ, ఇప్పటికే బిజర్వుచ్యాకునుంచి పవర్‌ప్రాజెక్టుల రూపములో 30 కోట్ల రూపాయలను తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

ఎస్.జి.ఓల బెదరింపును ఎదుర్కొనడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఆయన స్పష్టంచేశారు.

## హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక సంస్థ

### ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : హైదరాబాదును ఒక నగరాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిచ్చట వెల్లడించారు.

సికిందరాబాదులో మునిసిపల్ కార్పొరేషన్ భవనము పక్కనే 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న టవున్‌హాల్ భవనానికి ముఖ్యమంత్రి నేడు శంకుస్థాపన చేశారు.

నగరాభివృద్ధి సంస్థలో రోడ్డురవాణా సంస్థ ప్రతినిధులు, మునిసిపల్ కార్పొరేషన్ ప్రతినిధులు, పోలీసుశాఖ ప్రతినిధులు ఉంటారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాదు నగరాన్ని సుందర నగరంగా రూపొందించటానికే ఈ సంస్థ ఏర్పాటుచేయబడుతున్నది.

## హైదరాబాద్ నగర పాలక సంఘం బడ్జెట్

### మార్పులతో సర్వసభ్య సంఘం ఆమోదం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : హైదరాబాద్ నగరపాలక సంఘం సర్వసభ్య సంఘం ముఖ్యమైన మార్పులతో 1966—67వ సంవత్సర బడ్జెట్‌ను ఆమోదించింది. బడ్జెట్‌లను పరిశీలించేందుకుగాను సర్వసభ్య సంఘం గత జనవరి 10వ తేదీనుంచి 11 రోజులలో 18 సమావేశాలు జరిపింది.

స్థాయీ సంఘం అధ్యక్షుడు జనవరి 10వ తేదీన బడ్జెట్‌ను సమర్పించిన విషయం విదితమే. ఆదాయం, వ్యయం విషయాలలో స్థాయీ సంఘంవారు కమిషనర్‌తో ఏకీభవించలేదు.

ఆస్తిపన్ను 3 శాతం పెంచాలని కమిషనర్ ప్రతిపాదించారు. గరిష్ఠపన్ను 27 శాతాన్ని 30 శాతానికి పెంచి బడ్జెట్‌ను సరిపడా మొగా ఉంచాలని సంకల్పించబడింది. స్థాయీ సంఘం ఈ ప్రతిపాదనను ఆమోదించలేదు. సాధారణ 1200 రూపాయలు, అంతకుపైబడి ఆదాయంవచ్చే ఆస్తులపై డ్రైనేజి పన్ను అదనంగా ఒక శాతం పెంచడానికి సర్వసభ్య సంఘం అంగీకరించింది. తద్వారా అదనంగా 2 లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది.

యంత్రాలతో ఉన్న ఆస్తిపై పన్ను విధించడానికి సర్వసభ్య సంఘం, స్థాయీ సంఘము కూడా అంగీకరించాయి. దీనివల్ల రు. 125 చేలు అదనంగా ఆదాయం వస్తుంది.

భూములు భవనాలపై పన్ను విషయంలో స్థాయీ సంఘం ప్రతిపాదించిన రు. 81,17,160 లను సర్వసభ్య సంఘంవారు రు. 83,17,160 లకు పెంచారు. దీనివల్ల రు. 2 లక్షలు అదనంగా వస్తుంది.

వ్యయం విషయంలోకూడా సర్వసభ్య సంఘం కొన్ని ప్రధాన మైన మార్పులు చేసింది. సవరణలో పెర్కొంటిన ప్రతిపక్షంవారు సూచించడం, అది సహేతుకంగా ఉన్నందున కాంగ్రెసు సభ్యులు అంగీకరించడం బడ్జెట్ సమావేశాలలో ప్రత్యేకతగా పేర్కొనవచ్చును. చర్చలు పుణఃనాత్మకంగా జరిగాయి.

పౌర బాధ్యతలు, అభివృద్ధి పథకాలు గురించి ప్రచారం చేసేందుకుగాను స్థాయీ సంఘంవారు కేటాయించిన రు. 3500 లను సర్వసభ్య సంఘంవారు రు. 15 వేలకు పెంచారు. అలాగే మానసత్రిక నిర్వహణ వ్యయాన్ని రు. 5 వేలనుంచి రు. 10 వేలకు పెంచారు.

పైపారం బాలల సంక్షేమ కేంద్రానికి కేటాయించిన రు. 50 వేలను, సర్వసభ్య సంఘం రు. 20 వేలకు తగ్గించింది.

కమిషనర్ అంచనావేసిన మొత్తము ఆదాయం రు. 2,81,59,816 లను స్థాయీ సంఘంవారు రు. 2,96,52,808 రూపాలకు పెంచారు. సర్వసభ్య సంఘం ఈ ఆదాయాన్ని 3 కోట్ల 77 వేల 808 రూపాయలకు పెంచింది. ఆ మేరకు వ్యయాన్ని అంచనావేశారు.

## భారత్ - హంగరీ మైత్రీ సంబంధాలు

### శ్రీ కల్లాయ్ యాత్రవల్ల పటిష్టం కాగలవని శ్రీమతి ఇందిర ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : హంగరీ ప్రధాని శ్రీ న్యూలాక్లాయ్ భారతయాత్రవల్ల ఉభయదేశాలు మరింత సన్నిహితం కావడానికి వీలుకలుగగలవని ప్రధాని ఇందిరాగాంధి నేటిరాత్రి ఇక్కడ అన్నారు.

శ్రీ కల్లాయ్ గౌరవార్థం ఏర్పాటయిన విందు సభలో శ్రీమతి ఇందిర మాట్లాడుతూ తమ ఉభయుల మధ్య చర్చలు పరస్పరం ప్రయోజనకరమేకాకుండా, ప్రపంచంలో శాంతిసాధనకు, సహజీవనానికి తోడ్పడగలవని అన్నారు.

హంగరీ ప్రధాని మాట్లాడుతూ భారత—హంగరీ ప్రజలమధ్య ఉన్న మైత్రీ సంబంధాలు పటిష్టం కావడానికి తమ చర్చలు తోడ్పడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఇందుకు తాము శక్తివంచన లేకుండా కృషిచేస్తామని ఆయన హామీనిచ్చారు.

ఉభయదేశాల అభిప్రాయాలు, దృక్పథాలు ఒకటేనని ఉంటాయని శ్రీమతి ఇందిర, శ్రీ కల్లాయ్‌లు పేర్కొన్నారు.

సామాన్య మానవుని సంక్షేమానికి పాటుపడడంలో భారత, హంగరీలకు విశ్వాసం ఉన్నదని శ్రీమతి ఇందిర అన్నారు.

విభిన్నవర్గాలను అనుసరించి దేశాలతో శాంతియుత సహజీవనం నెరపడంలోనే, శాంతిసామరస్యంలోనే హంగరీ ప్రజలతో తమ పాలుపంచుకొంటున్నామని ఆమెపేర్కొన్నారు.

## హెచ్. ఆర్. & సి. ఇ (పరిపాలన) శాఖ

హిందూమతి జీవాదాయ ధర్మాదాయ పరిపాలన శాఖ కమిషనర్ వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ 29

F1/5109/66 తేది. 16-2-1966 — చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు కమిషనర్, హెచ్. ఆర్. & సి. ఇ. (ఎ) శాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారిచే రిజిస్టర్డు కంట్రాక్టర్లు నుండి K2 కాంట్రాక్టు పద్ధతిలో సీలువేసిన టెండర్లు, హిందూమతి, హైదరాబాద్ లో గల పనుల అధికారి కార్యాలయము నకు 9—3—66 న మధ్యాహ్నము 3—00 గంటలకు చేరునట్లు కోరుచున్నారు.

| వ. నెం. | పని పేరు | ధరావతు సొమ్ము | టెండరు షెడ్యూల్సు కాలపరిమితి | కాంట్రాక్టు ఖరీదు |
|---|---|---|---|---|
| | | రు. | రు—పై. | |
| 1. | కర్నూలుజిల్లా, దిగువ లెవెల్ బ్రిడ్జి వద్ద శ్రీ వీర సింహస్వామి ఆలయమునకు పోవు ఫీడర్‌రోడ్డు నకు బ్లాకు టాపింగ్ వేయుట. | 325/— | 5—10 | 3 నెలల |
| 2. | కర్నూలుజిల్లా దిగువ లెవెల్ బ్రిడ్జి వద్ద సన్నిధి కోనేరు పునరుద్ధరించుట. | 750/— | 5—10 | 3 నెలలు |
| 3. | కర్నూలుజిల్లా, దిగువ లెవెల్ బ్రిడ్జి వద్ద శ్రీవీర సింహస్వామి ఆలయ ప్రాకారములో గచ్చును పునరుద్ధరించుట. | 200/— | 5—10 | 3 నెలల |

టెండర్లను అదేరోజు సాయంత్రము 4—00 గంటలకు (దా.పన్.టు) హెచ్. ఆర్ & సి. ఇ. (ఎ) శాఖ కమిషనర్ వారిచే గాని లేక వారి ప్రతినిధిచే గాని తెరువబడును.

అలస్యముగా చేరిన టెండర్లు, ధరావతుసొమ్ము లేకుండ దాఖలు టెండర్లు నిరాకరించబడును. ధరావతుసొమ్ము బ్యాంకు డ్రాఫ్టు రూపంలో సెక్రటరి అండ్ ట్రెజరర్, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయము పునరుద్ధరణ సంఘము, హైదరాబాద్—29 వారి పేరువ్రాయబడినట్లుగా ఉండి డ్రాఫ్టును టెండరులో జతపర్చవలెను. ధరావతు సొమ్ము వడ్డీగా గాని లేక వారీవాలని మొత్తము పడిపోనని టెండర్లు నిరాకరించబడును.

టెండర్లు నోట్సును అక్షరములలోను, అంకెలలోను తెలియజేయవలెను. మరియు ప్రతి లయిటుమునకు మొత్తమును తెలుపవలెను.

టెండరులోపాటు లగు ఇన్‌కంటాక్సు అధికారుల నుండి పొందిన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును జతపర్చ వలెను.

టెండరు షెడ్యూళ్లకై లేదా పనుల వివరాలకై తెలిసిన ఖరీదు క్రింద పోస్టల్‌ఆర్డర్లను సెక్రటరీ & ట్రెజరర్, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ సంఘము, హైదరాబాద్—29 వారికి చెల్లింపబడునట్లు తీసి దాఖలు పర్చవలెను. ఎట్టి పరిస్థితులలోను లేదా మొత్తము తిరిగి యివ్వబడదు.

ఏ టెండరును గాని లేక అన్నిటిని గాని ఏ కారణము తెలుపకయే నిరాకరించుటకు హెచ్. ఆర్. & సి. ఇ. (పరిపాలన) శాఖ కమిషనరువారు హక్కును కలిగి యున్నారు.

జి. నారాయణచెట్టి,
కమిషనర్.

## పెద్దాపురం మునిసిపాలిటీ - ప్రకటన

(1965 సం॥ ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టమునందలి 81 వ సెక్షను ననుసరించి జారీచేయడమైంది)

ఇందు మూలముగా యావన్మందికి తెలియచేయడ మేమనగా ది 30—9—65 తేదీ గల 145 తీర్మానములో పెద్దాపురం పురపాలక సంఘమువారు 1965 ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము నందలి సెక్షను 96 మరియు 2వ షెడ్యూలు నందలి 17 (1) మరియు 17(2) రూలు ప్రకారము పెద్దాపురం మున్సిపలు పరిధిలో గల వ్యక్తులు మరియు కంపెనీల ఆదాయముల పైన విధించదగు వృత్తి పన్ను యీ దిగువ నుటపారించిన 1వ షెడ్యూలు నందలి రేట్ల ప్రకారము ది 1—4—66 తేదీ నుండి విధించుటకు నిర్ణయించి యున్నారు.

మరియు 1965 ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము నందలి సెక్షను 103, 113 మరియు 2వ షెడ్యూలు నందలి 21 (1) రూలు ప్రకారము పెద్దాపురం మున్సిపలు పరిధిలో గల వ్యక్తులు మరియు కంపెనీల ఆదాయముల పైన విధించదగు వృత్తి పన్ను యీ దిగువ నుటపారించిన 1వ షెడ్యూలు నందలి రేట్ల ప్రకారము ది 1—4—66 తేదీ నుండి విధించుటకు నిర్ణయించి యున్నారు.

మరియు 2వ షెడ్యూలు నందలి 17 (1) మరియు 17(2)ల ప్రకారము పెద్దాపురం మున్సిపలు పరిధిలో గల వ్యక్తులు మరియు కంపెనీల ఆదాయము పైన విధించదగు వృత్తి పన్ను.

| వరుస నెంబరు | తరగతి | | | | ది 1—4—66 తేది నుండి విధించదగు సం. పన్ను. |
|---|---|---|---|---|---|
| | | | | | రూ. |
| 1. | 30,000 | మించిన | | | 250/— |
| 2. | 26,000 | నుంచి | 30,000 | లకు మించని | 220/— |
| 3. | 24,000 | " | 26,000 | " | 200/— |
| 4. | 22,000 | " | 24,000 | " | 170/— |
| 5. | 20,000 | " | 22,000 | " | 160/— |
| 6. | 18,000 | " | 20,000 | " | 150/— |
| 7. | 16,000 | " | 18,000 | " | 140/— |
| 8. | 14,000 | " | 16,000 | " | 130/— |
| 9. | 12,000 | " | 14,000 | " | 100/— |
| 10. | 9,600 | " | 12,000 | " | 70/— |
| 11. | 7,200 | " | 9,600 | " | 50/— |
| 12. | 6,000 | " | 7,200 | " | 30/— |
| 13. | 3,600 | " | 6,000 | " | 10/— |
| 14. | 2,400 | " | 3,600 | " | 8/— |
| 15. | 1,200 | " | 2,400 | " | 4/— |

షెడ్యూలు 2

వాహనములు, బండ్లు మరియు బండరుపుల పన్నులు :—

1965 సం. ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ చట్టము నందలి సెక్షను 103, 113 మరియు 2వ షెడ్యూలులోని రూలు 21 (1) నుటపరించి పెద్దాపురం మున్సిపలు పరిధిలో నున్న లేదా ఉపయోగించిన వాహనములు, బండ్లు మరియు బండరుపులపై విధించదగు పన్నును యీ దిగువ 2వ షెడ్యూలులో నుటపరించినట్లు ప్రకారము ది 1—4—66 తేదీ నుండి విధించబడు వృత్తి పన్ను యీ దిగువ నుటపారించిన 1వ షెడ్యూలు నందలి రేట్ల ప్రకారము ది 1—4—66 తేదీ నుండి విధించుటకు నిర్ణయించి యున్నారు.

| వాహనములు మరియు బండరుపుల వివరములు. | ది 1—4—66 తేదీనుండి వర్తించు సం. పన్ను. |
|---|---|
| | రూ. |
| 1. స్ప్రింగులలో గాని లేక స్ప్రింగులలాగ ఉపయోగపడు యితర పరికరములలో నిర్మించిన ఒకటిగాని లేక అంతకు మించిన గాలి నింపబడిన టాయిరు నాల్గు చక్రములు వాహనము ఒకటికి | 30—00 |
| 2. స్ప్రింగులలో గాని లేక స్ప్రింగుల లాగ ఉపయోగపడు యితర పరికరములలో నిర్మించిన ఒకటిగాని లేక అంతకు మించిన గాలి నింపబడిన టాయిరు రెండు చక్రముల వాహనము ఒకటికి. | 10—00 |
| 3. గ్రామ ఫోనులు ఒక్క ఒకటికి. | 20—00 |
| 4. గ్రామ ఫోనులు లేక గ్రామఫోను ఒకటికి. | 4—00 |
| 5. పిల్లల వెలాయుధములు లేక గోలీకాయ కాటు వంటి స్ప్రింగు లలో గాని లేక స్ప్రింగుల లాగ ఉపయోగపడు యితర పరికరము లు గల లోపులు వాహనము ఒకటికి. | 6—00 |
| 6. గ్రామ ఫోను ఒకటికి. | 24—00 |
| 7. గ్రామ ఇంటి ఒకటికి. | 12—00 |
| 8. గ్రామ గానిమ ఒకటికి. | 1—00 |
| 9. గ్రామ కంటి ఒకటికి. | 1—00 |
| 10. గ్రామ మేక ఒకటికి. | 1—00 |
| 11. గ్రామ కుక్క ఒకటికి. | 1—00 |

పెద్దాపురం,
16—2—1966.

(సం) యస్ వి అప్పారావు,
స్పెషల్ ఆఫీసరు.



శ్రీశైలం నుండి శ్రీ వి. ఎస్. ఖారీ అనెం 12 వ తేదీ శ్రీ పెలుచ్చూరు వద్ద ప్రమాదంలో ప్రయాణించినట్టి పటో. ఫ్యాన్ గవర్నర్ శ్రీ పట్టం థా పిళ్ళ అధ్యక్షత వహించారు.

## అధికోత్పత్తికి పంటల ధరలు ప్రోత్సాహకరంగా వుండాలి

### అమెరికా రైతునాయకుల అభిప్రాయం

మద్రాసు, ఫిబ్రవరి 19: భారత దేశంలో ఆహారధాన్యోత్పత్తి అధికం కావాలంటే ధరలు రైతులకు ఆకర్షణీయంగా, ప్రోత్సాహకరముగా ఉండాలనీ, సబ్సిడీల ద్వారా గాని, ఇతర మార్గాల ద్వారా గాని ఈ పని జరుగవలసి ఉంటుందని అమెరికా రైతు నాయకులు అభిప్రాయపడుతున్నారు.

ఈ విషయాన్ని వెల్లడిస్తూ, భారత దేశంలో రైతులకు కొంతవరకు సహాయం లభిస్తున్నది గనే అది తగినంతగా ఉండటం లేదని రైతు నాయకుల బృందం ప్రతినిధి ఒకరు ఇవాళ ఉదయం పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

రైతుల నాయకుల పరిశీలనా పర్యటన కార్యక్రమం క్రింద ఆరు వారాలుగా ఈ దేశంలో పర్యటిస్తున్న అమెరికా రైతు బృందంలో అయిదు రైతు కుటుంబాలు ఉన్నాయి. వీరిలో శ్రీ వి. వి. ఎం. జెఫిల్‌టన్ దంపతులు (మెస్సాచుసెట్స్) శ్రీ బేబ్బు ఎ. హాలి దంపతులు (వెర్మాంట్), శ్రీ హార్వే ఎన్. లారెన్సు దంపతులు (ఇండియానా) శ్రీ చెస్టర్ హెచ్. వి. దంపతులు (న్యూయార్క్), శ్రీ రాబర్టు జి. ప్రోక్టరు దంపతులు (ఫ్లోరిడా) ఉన్నారు. వీరు నాలుగు రోజులపాటు చెంగల్పట్టు జిల్లాలో రైతు కుటుంబాలతో కలసి మెలసి ఉండి పని న్యవసాయ పద్ధతులను గమనించి వారి పద్ధతులను వివరం చేశారు. వీరు రెండు కుటుంబాలు, అత్తూరులోని శ్రీ ఎల్. శ్రీనివాసన్‌కు 3 కుటుంబాలు, ఒరగాడులోని శ్రీరాములు, గోవిందరాజుల నాయుడుగార్లకు అతిథులుగా ఉన్నారు.

పొన్నేరు పైరం లక్ష్యంగల శ్రీ ఆర్. శ్రీనివాసన్ తమిళ సాహిత్య సాంస్కృతిక బృందమును పత్రికా ప్రతినిధులకు పరిచయం చేసి ఇది ఏడున జట్టు అనీ ఇల్లాగే అయిదు జట్లు మన దేశంనిండి అమెరికాను సందర్శించాయనీ చెప్పారు.

ఈ కార్యక్రమమును వ్యవసాయంద్వారా శాంతికోసం జరుగుచున్న కృషియని ఆమెరికా రైతు నాయక బృందం ప్రతినిధి తెలియజేశారు. వ్యవసాయ పద్ధతులను పరస్పరం తెలుసుకొనుటకు కూడా యీ కార్యక్రమం ఉపయోగిస్తున్నదని ఆయన అన్నారు.

పెద్ద కమతాలతో కంటే చిన్న కమతాలలో వ్యవసాయం సమర్థవంతంగా జరుగుతుందని అమెరికా రైతు నాయకులు అభిప్రాయపడ్డారు. వ్యవసాయంలో రైతు కుటుంబము ప్రధానమైనదనీ అందువలన స్త్రీలను విద్యావంతులుచేయడం అవసరం అని చెప్పారు.

భారతదేశంలోని రైతులలో రెండు వర్గాల వారు ఉన్నట్లు, ఒకటి మధ్య తరగతి అనండి లేదా ఏమని పేరు పెట్టినా కష్టపడి పని చేస్తున్నారని అమెరికా రైతు నాయకుడు ఒకరు చెప్పారు.

## కాకరపర్తి భావనారాయణ కళాశాల దినోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 19 : విద్యార్థులు ఉపాధ్యాయులపట్ల గౌరవభావం పెంపొందించుకోవాలని సి. ఆర్. ఆర్. కళాశాల (ఏలూరు) ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎన్. సుబ్రహ్మణ్యం మొదటి స్థానిక శ్రీ కాకరపర్తి భావనారాయణ కళాశాల దినోత్సవంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు. స్వల్పకాలంగా ఈ కళాశాల సాధించిన ప్రగతిపట్ల శ్రీ సుబ్రహ్మణ్యం సంతృప్తి వ్యక్తపరిచారు.

ఆకాశవాణి విజయవాడ కేంద్రం డైరెక్టర్ శ్రీ ప్రసాద్‌కిషన్ ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షతవహించారు. కళాశాల మొదటి బట్చు విద్యార్థులు ఉత్తమ సంప్రదాయాలను వెంకొల్పి భావిపౌరులకు మార్గదర్శకులు కావాలని శ్రీ ప్రసాద్‌కిషన్ ప్రబోధించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. సుందరం స్వాగతం చెబుతూ, కళాశాల స్థాపన వివరాలను తెలియజేశారు. రూ. 125 వేలు కళాశాలకు విరాళమిచ్చిన శ్రీ కాకరపర్తి భావనారాయణ గారికి ప్రిన్సిపాల్ జోహార్లర్పించారు.

పాలకవర్గం కార్యదర్శి శ్రీ ఉప్పిరి జగన్మోహనరావు, సహాయ కార్యదర్శి శ్రీ కొప్పురావూరి సత్యనారాయణ గారం నాయకత్వాన ఏడాదిలో 450 వేం రూపాయల విరాళం వసూలు కాగలదని ప్రిన్సిపాల్ ఆకాంక్షం వెలిబుచ్చారు.

విద్యార్థిసంఘం కార్యదర్శి శ్రీ టి. లక్ష్మీ నారాయణ నివేదిక చదివారు. శ్రీమతి ప్రసాద్‌కిషన్ బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థి సంఘం సహాయ కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. బషీర్ వందన సమర్పణ చేశారు. శ్రీ ఎస్. శ్రీనివాసరావు ఏకపాత్రాభినయం చేశారు.

## కేంద్ర ఉద్యోగిని ఆత్మహత్య

### జీవితంపై నిరాశ ఫలితం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : భారత ప్రభుత్వ పబ్లికేషన్స్ డివిజన్‌లో అసిస్టెంట్ ఎడిటరుగా పనిచేస్తున్న కుమారి రోషన్‌హార్కర్ శవాన్నివిన్న ఆమె పనిచే గ్రుహంలో కనుగొన్నారు. ఆమె దక్షిణ ఢిల్లీలో కాకానగర్ ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈమె వయస్సు 40 సంవత్సరాలు.

ఆమె గదిలో ప్రేలాడుబడి ఉండడాన్ని గదికి గల కిటికీలో నుంచి చూశారు.

పోలీసులకు ఆమె ఒక లేఖవ్రాస్తూ, తన జీవితంలో నిరాశచెందానని, తన మరణానికి యితరు లెవరూ బాధ్యులు కారని తెలిపారు.

శవాన్ని పరీక్ష నిమిత్తం పంపారు.

ఈమె బెంగుళూరులో ఒక ప్రముఖ ఇంజినీర్ కుటుంబానికి చెందిన మహిళ.

## ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం

విజయవాడ, ఫిబ్రవరి 19 : ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ స్థాపకులు శ్రీయుతులు మారిపెంటనరసింహం [illegible] తైలవర్ణ చిత్రాలను వ్రాయించి సంఘ కార్యాలయంలో ఉంచుటకు యిక్కడ జరిగిన సంఘ సభ్యుల సమావేశం, కార్యనిర్వహణ సమితి సమావేశంలో తీర్మానించారు. గ్రంథాలయ ప్రదర్శనం ఏర్పాటుకు రు 1000 లు సిరాలిచ్చిన శ్రీ చింతలపాటి సీతారామచంద్ర పరప్రసాదమూర్తిరాజుకు, కీ. శే. హరిసర్వోత్తమరావు జీవిత మును గ్రంథరూపంగా అచ్చువేయుటానికి రు 2000 లు విరాళమిచ్చిన శ్రీ కాటమంచి వెంకటసుబ్బయ్యకు కృతజ్ఞత తెలుపుతూ తీర్మానించారు.

శ్రీయుతులు లాలబహదూర్ శాస్త్రి, సాధుస్వామి, హెచ్. బి. భాషా, ఎన్. వి. గాడ్గిల్, జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి, గుంటూరు లక్ష్మీనాథంగార్ల మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

శ్రీ కాళోజీనారాయణరావును యావజ్జీవిత గౌరవ సభ్యులుగను, శ్రీ చింతలపాటి సీతారామచంద్ర పరప్రసాదమూర్తి రాజును సంఘ ఉపాధ్యక్షులుగను, కార్యనిర్వాహకవర్గ సభ్యులుగను ఎన్నుకున్నారు. పాలకవర్గానికి 36 మంది సభ్యులను ఎన్నుకున్నారు. "ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘము" అనే పేరుతో క్రొత్తగా రిజిస్టరు చేయుటానికి తీర్మానించారు.

## ప్రభుత్వ సంస్థల్లోని కార్మికుల ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 20 : ప్రభుత్వ శాఖలకు, ప్రభుత్వ రంగంలోని సంస్థలకు సంబంధించిన కార్మికులు రేపు సాయంకాలం పూలేగింపు జరిపి, సచివాలయం నుండు ప్రదర్శన జరుపుతారు. ఈ చర్యతీసికోవాలని కార్మిక సంఘాల సంయుక్త కార్యవర్గ సంఘం నిర్ణయించింది.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో సమానంగా తమ కలవు భత్యం పెంచాలనీ, పరిశ్రమలలోని కార్మికులకు బోనస్ యివ్వాలనీ కోరుతూ శాసన సభలకి, శాసన మండలి అధ్యక్షునికి కార్యవర్గపై సంఘం విజ్ఞప్తి పత్రాన్ని సమర్పిస్తుంది.

సచివాలయం నుండు జరిగే ప్రదర్శనలో శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిళ్ళంపల్లి వెంకటేశ్వర్లు, శ్రీ కెన్నేటి విశ్వనాథం, ఎన్. బి. వి. ఎల సంఘం అధ్యక్షుడు శ్రీ శ్రీరాములు, శ్రీ పగ్గం మొహియుద్దీన్, శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్ ప్రభృతులు హాజరవుతారు.

## నిరాహారదీక్ష

### మెడికల్ ఉద్యోగులచే

హైదరాబాదు, ఫిబ్రవరి 20: ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఉద్యోగుల యూనియన్‌కు చెందిన 17 శాఖల నాయకులు నేడు సచివాలయం ముందు మూడు రోజుల నిరాహార దీక్షను ప్రారంభించారు. ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ కె. ఎల్. మహేంద్ర ఈ నిరాహార దీక్షకు ప్రారంభోత్సవం చేశారు.

## బియ్యం డెలివరి నిబంధనల చిక్కులు

### కృష్ణాజిల్లా బియ్యం మిల్లర్లసంఘం వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 20 : రాష్ట్ర ప్రభుత్వం బియ్యం డెలివరీలలో అనుసరిస్తున్న నిబంధనలను 31-1-66 నుండి సవరించడంవల్ల రైసు మిల్లర్లు విపరీతమైన కష్టాలకు లోనవుతున్నారని, కృష్ణాజిల్లా బియ్యం మిల్లర్ల సంఘ కార్యవర్గం తీర్మానించింది.

బియ్యంలో సహజంగా కలిసి ఉండే నూకలు, ముక్క గింజలు, నెమ్ము వగైరాల విషయంలో విధించిన కోటాను 1 నుండి 3 శాతానికి పెంచటం ఎక్కువ అందోళన కలిగించిందని, క్రొత్త నిబంధనల ప్రకారం బియ్యం డెలివరీ చేయటం దుస్సాధ్యమని అందువల్ల ప్రభుత్వం లక్షణమే ఒక సాంకేతిక ఉన్నత అధికారిని నియమించి, అయినే స్వయంగా ధాన్యాన్ని బియ్యంగా చేయించి అలా బియ్యంగా చేయించిన బియ్యంలో సహజంగా ఉండే లక్షణాలకు అనుగుణంగా నిబంధనలు సరి చేయాలని కూడా యిచ్చిన రైసుమిల్లర్ల సమావేశంలో కృష్ణాజిల్లా రైసు అండ్ ఆయిల్ మిల్లర్సు అసోసియేషన్ కార్యవర్గం తీర్మానించింది.

శ్రీ అడుసుమల్లి సుబ్బారావు అధ్యక్షత వహించారు.

## మంత్రుల పర్యటన

### ముఖ్యమంత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19: శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి 21 వ తేదీ అనంతపూరు బయలుదేరుతారు. మనటిరోజు పట్టణాల్లో బహిరంగ ప్రచెట్టుకు శంకుస్థాపన చేస్తారు. తరువాత పుట్టపర్తి వెడతారు. ఫిబ్రవరి 23 న ఆయన తిరుపతిలో కళాశాల ప్రదానికి వేదిక గోష్ఠిలో పాల్గొంటారు. తరువాత కుర్నూలు బయలుదేరుతారు. మరునటి రోజు వారు శ్రీ తిరుకుట్టాలనాథస్వామి ఆలయాన్ని సందర్శిస్తారు. అక్కడ విశ్రాంతి భవనానికి, మేనాటంట్వామి పటానికి, స్త్రీల కళాశాల హాస్టలుకు శంకుస్థాపనలు చేస్తారు. తరువాత వారు రామేశ్వరం బయలుదేరుతారు. ఫిబ్రవరి 25 న వారు అక్కడ విశ్రాంతి భవనానికి శంకుస్థాపన జరిగే ఉత్సవానికి అధ్యక్షత వహించి, బాలికా విద్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఫిబ్రవరి 26 నవారు మద్రాసుకు తిరిగి చేరుకుంటారు. మరుసటి రోజు వారు వేలూరులో కుష్ఠు రోగుల ఆసుపత్రిలో పుంటూ చికిత్స పొందే వాళ్లకు ప్రారంభోత్సవం చేస్తారు. తరువాత ప్రసాదంపాడులో సహకారబియ్యం మిల్లుకు ప్రారంభోత్సవం చేస్తారు. ఫిబ్రవరి 28 న వారు రాజధాని చేరుకుంటారు.

### శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి

ఆహారమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఫిబ్రవరి 23 న హైదరాబాదునుంచి కారులో బయలుదేరి రాత్రి 1 గంటకు నెల్లూరు చేరుతారు. మళ్లీ 27 వ తారీఖు ఉదయం బయలుదేరి గుంటూరు మీదుగా రాత్రికి హైదరాబాదు చేరుకుంటారు.

### శ్రీ చెన్నారెడ్డి

పరిశ్రమలమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి ఫిబ్రవరి 22 న హైదరాబాదునుండి జగిత్యాలకు బయలుదేరుతారు. అక్కడ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ సంఘ సమావేశంలో పాల్గొంటారు. కైకాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు. తరువాత కేసీపల్లిలో ఆయన పంచాయతీవారి గ్రామీణ వైద్యశాలకు ప్రారంభోత్సవం చేస్తారు.

### శ్రీమతి టి. సదాలక్ష్మి

సాంఘిక సంక్షేమశాఖమంత్రి శ్రీమతి టి. సదాలక్ష్మి ఫిబ్రవరి 24 వ తేదీన హైదరాబాదునుండి విజయవాడకు బయలుదేరుతారు. తరువాత ఆమె మచిలీపట్నంలోని స్త్రీల, కొండజాతుల సంక్షేమ కార్యాలయం చూచి దివి తాలూకాలోని పెద ముక్తేశ్వరి గ్రామానికి వెళ్లతారు. ఫిబ్రవరి 25 తారీఖున ఆమె రాజధానికి చేరుకుంటారు.

### శ్రీ తిమ్మారెడ్డి

హైదరాబాదు, ఫిబ్రవరి 20: ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిచ్చటనుంచి బయలుదేరి కడపవెళ్లారు. వాయుద్రాడు, ఎరుపేరి, కావలి, విజయవాడ సందర్శించి 28 వ తేదీకి హైదరాబాదు చేరుకుంటారు.

## కాంగ్రెస్‌ను ఎన్నికల్లో ఓడించాలి

### హిందీ వ్యతిరేకోద్యమ సభలో రాజాజీ ప్రసంగం

మద్రాసు, ఫిబ్రవరి 20 : హిందీ సమస్యపై కాంగ్రెస్ మంత్రివర్గ వైఖరి ప్రజల భావానికి అనుగుణంగా లేదనీ, అందువల్ల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి తొలగించాలనీ మద్రాసు రాష్ట్రంలోని ప్రజలకు స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి నేడు విజ్ఞప్తి చేశారు.

తమిళనాడు విద్యార్థుల హిందీ వ్యతిరేక ఆందోళన మొదలై మొదటి జరావేళంలో శ్రీ రాజగోపాలాచారి మాట్లాడుతూ పైవిధం చెప్పారు.

మంత్రులను, వారి మిత్రులను తిరిగే ముమూడు ఎన్నికలలో వోడించగలిగినప్పుడు హిందీ సమస్యపై మీరు విజయాన్ని సాధించినట్లు నిజంగా చెప్పుకోవచ్చునని విద్యార్థులకు చెప్పారు.

ఈ సమావేశానికి టిక్కెట్లు పెట్టి నప్పటికీ, జనం బాగా వచ్చారు. ఆంధ్రప్రదేశ్, పెరియార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుంచి ఒక్కొక్క ప్రతినిధి కూడా పాల్గొనారయ్యారు.

ఇలాంటి సమస్యపై— అంటులోనూ గత ఏడాది జరిగినట్టుగానే ఆందోళన జరిగి నప్పుడు—మంత్రులు మాట్లాడక పూరుకుంటే, మరోదేశంలో అయితే వారిని సహించే వారు కాదన్నారు. తాము సహనాన్ని కోరుతున్నప్పటికీ, అన్యాయం జరుగుతూంటే సహనానికి స్థానం లేదన్నారు.

కాంగ్రెస్‌కు వోటు చేయడం కన్నా వోట్లను చెత్తబుట్టలో వేయడం మంచిదనీ, హిందీని బలవంతంగా రుద్దే విషయంపై ప్రజల భావం ఏమిటో లక్ష్యపెట్టకుండా కాంగ్రెస్‌కు బాగా అర్థం కాగలదని అన్నారు.

దేశ రాజధాని హిందీ భాషా ప్రాంతంలో ఉండడం వల్ల హిందీని హిందీయేతరులపై రుద్దుతున్నారంటూ శ్రీ రాజగోపాలాచారి ఇలా అన్నారు : "భారత దేశానికి మద్రాసు రాజధాని అయి ఉంటే, తమిళాన్ని అధికార భాషచేయడానికి హిందీవాదులు లంగీకరిస్తారా? ఒక మాతృభాషను ప్రజాదరంబంధం చేయడం ఒక పెద్ద నది ప్రవాహగతిని మార్చడం అంత కష్టం. హిందీని దొడ్డి గుమ్మం నుంచి—నిబంధనల ద్వారా— రుద్దడం మరీ దారుణం. హిందీ వ్యతిరేకోద్యమాన్ని హిందీని బలవంతంగా రుద్దడంపై యుద్ధంగా అభివర్ణించడం సరిగా ఉంటుంది."

## ప్రత్యేక నాగభూమి కోరిక తగదు

### అజ్ఞాత నాయకులకు ప్రజాసోషలిస్టుపార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : భారత యూనియన్ వెలుపల వుండే విధంగా ప్రత్యేక నాగభూమిని కోరుతున్న అజ్ఞాత నాయకులకు నేడు ప్రజాసోషలిస్టు జాతీయ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ప్రజా సోషలిస్టు పార్టీ నేడొక తీర్మానం ఆమోదిస్తూ, ఢిల్లీలో గల ఏ ప్రభుత్వమైనా ఇట్టి కోరికకు ఆమోదం తెలుపజాలదనీ నేటి అంతర్జాతీయ పరిస్థితిలో వేరుగా వుండి నాగభూమి మన జాలదనీ పేర్కొన్నారు.

### కాంతిసంఘం 'కృషి': అజ్ఞాతనాయకుని ప్రశంస

శాంతి సంఘం జరిపిన నిర్విరామ కృషి కారణంగానే తాము భారత ప్రధానితో ముఖాముఖి సంభాషణ జరిపేందుకు వీలు కలిగిందని అజ్ఞాత నాగ బృందం నాయకుడు కుగాటో సుభాయ్ నేడు అన్నారు.

అజ్ఞాత నాగ బృందానికి స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ మసానీ ఏర్పాటు చేసిన సత్కార సమావేశంలో శ్రీ సుభాయ్ ప్రసంగిస్తూ రెండవ ప్రపంచ యుద్ధంలో నాగభూమి ప్రజలు ఎన్నో కష్టాలకు గురి అయ్యారని అన్నారు. స్వాతంత్ర్యం తరువాత భారత సైన్యం జరిపిన దురాచారాలకు నాగ ప్రజలు గురి అయ్యారని ఆయన పేర్కొన్నారు. మొత్తంమీద నాగభూమి ప్రత్యేక 'దేశం' అనీ దీనిని అందరూ గుర్తించాలని ఆయన తమ ప్రసంగంలో ధ్వనించారు.

ఈ సమావేశంలో నాగ శాంతి సంఘం సభ్యులు, పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు ప్రధానికి, అజ్ఞాత నాగబృందానికి జరిగిన సమావేశం నాగ సమస్య పరిష్కారంలో తొలిమెట్టు అని శ్రీ బి. పి. చాలిహా, రెవెరెండ్‌స్కాట్ అన్నారు. పీరిరువురు నాగ శాంతి బృందం సభ్యులు.

ఈ సంభాషణలవలన మొండి పట్టుకొంత సడలిందని కూడా వారు పేర్కొన్నారు.

విజయవాడ వద్ద కృష్ణానదిలో మహాశివరాత్రి నాడు పుణ్యస్నానాలు

## క్రీడారంగం

## 'రంజీట్రాఫీ' రివసారి బొంబాయి కైవసం

### 8 వికెట్‌లతో రాజస్థాన్‌పై గెలుపు

జైపూర్, ఫిబ్రవరి 20 : బొంబాయి క్రికెట్ జట్టు రంజీట్రాఫీ ఫైనల్స్ దూరగొన్నది.

ఈ విజయం బొంబాయి జట్టుకు వరించడం వరుసగా 8వసారి. రాజస్థాన్‌పై నేటి ఉదయం ఐదో వికెట్ నష్టానికి 150 పరుగులతో ఆడుతూ మొదటి ఇన్నింగ్స్ ఆడి 8 వికెట్లు అధ్యక్షులతో అతిక్రమించి గెలుపు చూరగొనే ఆశతో తమ ఆటను కొనసాగించారు.

అతిథివడేకర్ యీ విజయంలో పాలు పంచుకుంటూనే వ్యక్తిగతంగా రంజీట్రోఫీలో 2 వేల పరుగులు సాధించిన ఘనత దక్కించుకున్నారు.

రాజస్థాన్ బొంబాయికి ప్రత్యర్థిగా తలపడటానికి రావడం యిది 3వ సారి.

32 పరుగులు సాధించకపోవడం బొంబాయి రెండు వికెట్లు పోగొట్టుకుని ఆ పరుగులను చూరగొన్నది.

ఫైనల్స్ : స్కోరులు :— రాజస్థాన్ 125, 288 మరియు బొంబాయి 382, 32.

### భూపతికి జూనియర్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్

మద్రాసు, ఫిబ్రవరి 19: నేడిక్కడ దక్షిణ భారత టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో ఫైనల్స్‌లో సి. జి. కె. భూపతి మద్రాసుకు చెందిన ఎనందఅమృతరాజును 6—1, 6—3 స్కోరులో వోడించి జూనియర్ సింగిల్స్ టైటిల్ గెలుపొందారు.

జి. మిశ్రా, భూపతిలు కలసి జూనియర్ డబుల్స్ కూడా గెలుపొందారు. వీరు ఎన్. ఎన్. మిశ్రా, ఆనంద్‌అమృతరాజులను 6—3, 6—1 స్కోరులో వోడించారు.

### ఫుట్‌బాల్ పోటీలో బెంగాల్ జట్టు ఫైనల్స్‌కు రాక

త్రిచూర్, ఫిబ్రవరి 19: సంతోష్‌ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలో గత సంవత్సరం రన్నర్స్ అప్‌గా వచ్చిన పశ్చిమబెంగాల్ జట్ట

# సరిగా పనిచేయని లలితకళా అకాడమీలకు గ్రాంట్లు రద్దు

## రాష్ట్ర అకాడమీల సమావేశంలో డాక్టర్ ముల్క్‌రాజ్ ఆనంద్ హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 20:

**రాష్ట్రాలలోని లలిత కళా అకాడమీలు సంతృప్తికరంగా పనిచేయని పక్షంలో, వాటికిచ్చే గ్రాంట్లను రద్దు చేయవచ్చునని కేంద్ర లలిత కళా అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ ముల్క్‌రాజ్ ఆనంద్ హెచ్చరించారు.**

నిన్న సాయంకాలం ఇక్కడ కళాభవన్‌లో రాష్ట్ర అకాడమీల సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విధంగా చెప్పారు.

తమ కార్యక్రమాలను గురించి, సాధించిన ఫలితాలను గురించి వివేదికలను నిష్కర్షగా పంపవలసిందనీ, అందువల్ల వారి కృషిని సమంజసంగా సిద్ధపరచి చేయడం సాధ్యపడగలదని రాష్ట్ర అకాడమీలను డాక్టర్ ముల్క్‌రాజ్ కోరారు.

కేంద్ర అకాడమీ మాజీ అధ్యక్షుడు నవాజ్‌మెహ్దీ నవాజ్‌జంగ్ సమావేశాన్ని ప్రారంభిస్తూ, అప్పుడు లేని చోట్ల రాష్ట్ర అకాడమీలను నెలకొల్పవలసినదని కోరారు.

ఈ సమావేశం యీ రోజుకూడ జరుగుతుంది. వివిధ రాష్ట్రాలనుంచి లలితకళా అకాడమీల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

డాక్టర్ ముల్క్‌రాజ్ ఆనంద్ మాట్లాడుతూ కళాభిమాన అమ్మకాలకు విక్రయ కేంద్రాలను రాష్ట్ర అకాడమీలు ఏర్పాటు చేయాలనీ, లేకపోతే కళాకారులకు అకాడమీలు చేసే ధన సహాయం పాసుభూతి చూపడమే కాగలదనీ అన్నారు. మంత్రుల గృహాలలో ఏటా కొన్ని చిత్ర కాలండర్లు తప్ప, మంచి పెయింటింగ్స్‌గానీ, శిల్పాలుగానీలేవనీ, వారి యిళ్లలో కొన్ని పెయింటింగ్సు అకాడమీలు ఏర్పాటు చేయాలనీ, అయితే వాటిని వారు కొనగలరనే ఆశిస్తున్నామనీ అన్నారు.

తమ కృషిని కళాకారులే నిర్మాణాత్మక దృష్టితో విమర్శించుకోవాలని నిర్మాణాత్మకంగా తన మనస్సును పట్టించుకొన్నకళాకారులేదనీ కళాకారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. బ్రిటిష్ సంస్కృతి అలవడడంవల్ల దేశంలోని విజ్ఞానవంతులకు సామాన్య ప్రజానీకానికి సంబంధం లేకుండా పోయిందని యీ తరణంలో ప్రజలను సంఘటితపరచడంలోను వివిధ రంగాలకు చెందిన కళాకారులను ఒక చోటికి చేర్చడంలోను లలితకళాఅకాడమీలు ఎంతో కృషి చేయవచ్చునని అన్నారు.

కేంద్ర అకాడమీ కార్యదర్శి శ్రీ బి. ఎన్. నవ్వాల్ వందన సమర్పణ చేశారు.

## సాహిత్య అకాడమీ బహుమతులు

### రాష్ట్రపతిచే ప్రదానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : మానవాళిలో సమైక్యత సాధనకే సాహిత్యవేత్తలు కృషి చేయాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు అన్నారు.

మానవ భావాలకు కొత్త రూపం ఇవ్వాలని 1965 సాహిత్య అకాడమీ బహుమతులను ప్రదానంచేస్తూ నేడు రాష్ట్రపతి రచయితలను కోరారు.

మానవాళిలో సహకారం, మరింత ప్రయోజనాత్మక జీవితం వృద్ధి చేసేందుకు సాహిత్యం ఎంతో కృషిచేయాలని రాష్ట్రపతి అన్నారు.

1965 బహుమతి గ్రహీతలలో ముగ్గురు మాత్రం బహుమతులు స్వీకరించటానికి రాలేదు.

ఆంధ్ర భాషలో 'మిశ్రమంజరి' రచయిత శ్రీ రాయప్రోలు మల్లారావుకు సాహిత్య అకాడమీ బహుమతి లభించింది.

—:o:—

## కొసిగిన్ జన్మదినోత్సవం

### ప్రధాని ఇందిరాగాంధి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ జన్మదినోత్సవం సందర్భంగా ప్రధాని ఇందిరాగాంధి తన శుభాకాంక్షలను తెలియజేస్తూ ఒక సందేశాన్ని పంపించారు. భారత్, రష్యాల మధ్య సమ్మతం నెలకొని వున్న మైత్రీ సహకార సంబంధాలు, ప్రపంచ శాంతి ప్రయోజనాల దృష్ట్యా భారత్, రష్యాల ప్రయోజనంష్ట్య మరింత దృఢతరం కాగలదని తాము ఆశిస్తున్నట్లు శ్రీమతి ఇందిరా గాంధి తన సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ కోసిగిన్ రాజనీతిజ్ఞతకు, ప్రపంచ శాంతి పరిరక్షణకోసం ఆయన చేస్తున్న కృషికి శ్రీమతి గాంధి జోహార్లను అర్పించారు.

—:o:—

## అమెరికా యిచ్చిన అప్పు కొత్త పథకాలకు కాదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : భారతదేశానికి అమెరికా ఇచ్చిన 10 కోట్ల డాలర్ల ఋణం సమ్మతం ఉన్న పారిశ్రామిక విభాగాలకు, విడిభాగాల కొనుగోలుకేగాని, కొత్త పరిశ్రమలు ప్రారంభించడానికి కాదని స్పష్టీకరించటం జరిగిందని, ఇదే నిబంధన పాకిస్తాన్‌కు ఇచ్చిన 5 కోట్ల డాలర్ల ఋణానికి గూడ వర్తిస్తుందని నేడు ఇక్కడ అమెరికా రాయబార కార్యాలయం జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# వియత్నాంలో మిశ్రమ ప్రభుత్వం

## రాబర్ట్ కెనడీ సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 20 : వియత్నాంలో శాంతి సంప్రతింపులుకొనసాగడానికివీలుగా కమ్యూనిస్టులతో కలిపి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అమెరికా సమ్మతించాలని సెనేటర్ రాబర్ట్ కెనడీ నేడు సూచించారు.

చర్చలద్వారా ఒప్పందంకుదరాలంటే కమ్యూనిస్టులకు అధికారంలోను బాధ్యతలోను భాగం ఇవ్వడం చాల అవసరమని ఆయన అన్నారు.

స్వర్గీయ కెనడీ సోదరుడైన రాబర్ట్ కెనడీ ఇక్కడ ఒక ప్రకటనలో ఇలా తెలిపారు.

"వియత్నాంలో శాంతిస్థాపనవల్ల అధిపత్యం అంతరంగిక విజయం ఏర్పడబోతోందనేందుకు నైపుణ్యం, రాజకీయ విజ్ఞత అవసరం. ఘర్షణలు అనివార్యతను పరిష్కరిస్తాయి, పునర్విభజీకరణపై వోటింగ్ అవకాశాన్ని ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా వుండాలి.

అంతర్జాతీయ హామీలద్వారా వియత్నాంలో ఒప్పందం సాధించాలని, విదేశీ సేనలను లవ మోవడం, వివిధదళాలలో ఉపసంహరించాలని విశ్వసనీయమైన అంతర్జాతీయసంస్థ పర్యవేక్షణలో దాజకీయ పరిష్కార విధానం కోసం పట్టుబట్టాలని శ్రీ రాబర్ట్ కెనడీ అన్నారు.

కమ్యూనిస్టులతో సహ వియత్నాంలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు కావాలన్న సెనెటర్ కెనడీ సూచనపై వ్యాఖ్యానించడానికి వైట్ హౌస్ నిరాకరించింది.

## అవకాశాలు లేవని హంఫ్రీ ప్రకటన

వెల్లింగ్టన్, ఫిబ్రవరి 20—దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టులతో కలసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఏమాత్రం అవకాశంలేదని అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీహ్యూబర్ట్ హంఫ్రీ నేడిక్కడ ప్రకటించారు.

## తూర్పుసరిహద్దుల కి ఉద్రిక్తత సడలింపు

### ఫిబ్రవరి 22 న తిరిగి సైనికాధికారుల సమావేశం

కలకత్తా, ఫిబ్రవరి 20—భారత్—తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్తత సడలింపుకు జరుగుతున్న కృషి పురోగతిని, ఫిబ్రవరి 22 వ తేదీన జరిగే ఉభయ దేశాల సైన్యాధికారుల సమావేశంలో సమీక్షించగలరని ఇక్కడ తెలియవచ్చింది.

తూర్పు రంగం ప్రధానాధికారి లెఫ్టినెంట్—జనరల్ మానెకుషా (భారత్), ఫిబ్రవరి 22 వ తేదీన ఢాకా వెడతారు. అక్కడ పాకిస్తాన్ సైనికాధికారి మేజర్—జనరల్ ఫజల్‌ముకీమ్‌ఖాన్‌తో ఆయన సమావేశం జరుపుతారు.

ఫిబ్రవరి 25 వ తేదీలోపుగా వీలు కలిగినప్పుడు ఢాకా రావలసిందని మేజర్ జనరల్ ముకీమ్‌ఖాన్ లెఫ్టినెంట్—జనరల్ మానెకు షాను ఇటీవలే ఆహ్వానించారు.

## కిరసనాయిలు సరఫరా : లోక్‌సభలో ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : దేశంలో కిరసనాయిలు సరఫరా గురించి, పశ్చిమ బెంగాల్‌లో సరఫరాకు ప్రాధాన్యత ఇస్తూ రేపు లోకసభలో పెట్రోలియం రసాయనాల శాఖ సహాయ మంత్రి శ్రీ అలగేశన్ ఒక ప్రకటన చేస్తారు.

## అక్రమంగా గ్రామోద్యోగులను యింకా శిక్షిస్తున్నారు

### రాష్ట్ర సంఘ కార్యదర్శి విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 20—రెవిన్యూ మంత్రి పోలీ ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా స్థానిక అధికారులు గ్రామోద్యోగులపై కొన్నిచోట్ల సమూలు చేయలేదనే నెపంతో అక్రమంగా చర్యలు తీసుకొంటూనే వున్నారనీ, ఇది అత్యంతఆక్షేపణీయమనీ రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ నేడు విమర్శించారు.

ఆంధ్ర హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో అప్పీలు చేసిన దృష్ట్యా నూనా, స్థానిక అధికారులు అచ్చితమైన స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయనిదృష్ట్యా, సమూళ్ళు పరిగా లేకపోవటానికి ఇప్పుడు ఈవిధంగా స్థానిక అధికారులు గ్రామోద్యోగులను దాష్టీకంగా వేధించటం ఎంతమాత్రం సబబుకాదు. దీనికి తోడుగా నీటిమధ్యలో సుప్రీంకోర్టు తీర్పు రావటం, ఈ ఏడాది వివరీత క్షామం రావటం, వీటివలన ప్రభుత్వం శిస్తు మినహాయింపులు మంజూరు చేయటం మొదలయిన సౌకర్యాలు సమకూర్చింది.

క్షామ పీడితప్రాంతాల వివరాలివ్వనా గ్రామోద్యోగులకు అందజేయబడతాయి. ఇలువంటి అవకతవకలు కారణంగా కలుగుచేసిన శిస్తు సమూళ్ళకు సోరులేని గ్రామోద్యోగులను బాధ్యులనుచేసి వారిపై చర్యలు తీసుకొనటం జరుగుతుంది.

కొన్ని ప్రాంతాలలో కారణం చూపించకుండానే జీతాలు ఇవ్వకపోవటం, ప్రభుత్వపు ఉత్తర్వులకు అతిక్రమించటం, సస్పెన్షన్‌లో వుంచటం వంటివి జరుగుతున్నాయి అని ఆయన అన్నారు.

అందుచేత ఈ అవకతవకలను పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియోగించాలని గూడ శ్రీ సత్యనారాయణ కోరారు.

ఫిబ్రవరి 16 వ తేదీన తాము రెవిన్యూ బోర్డు మొదటి సభ్యుడిని కలుసుకొన్నామనీ ఆయన తమ చేతనయిన సహాయమంతా చేయగలమని హామీ యిచ్చారనీ, ఆ రోజునే తామ్ము రెవిన్యూ మంత్రిని కలుసుకొన్నామనీ ఆయన కూడ అట్లాగే హామీ యిచ్చారనీ శ్రీ సత్యనారాయణ గ్రామన్నారు.

పై సమస్యలను, ఇతర వివిధ సమస్యలను చర్చించటానికి త్వరలో రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గం సమావేశం కానున్నదనీ, గ్రామోద్యోగులకు ప్రస్తుతం వున్న అలకు మించిన పనిని అప్పగించేందుకు కొన్ని సూచనలు చేసే విషయంగూడ కార్యవర్గం పరిశీలిస్తుందనీ ప్రధాన కార్యదర్శి వ్రాశారు.

ఈ నెల 15 వ తేదీన రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ రాష్ట్రపతి భవన్‌లో శ్రీమతి జహానారా జైపాలు సింగ్‌తో కేంద్ర ప్రభుత్వ ఉపమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించినప్పటి చిత్రం.

# లావోస్‌లోని చైనా దౌత్య కార్యాలయంపై అమెరికాదాడి

## పెకింగ్ తీవ్ర నిరసన: ఇది యుద్ధ విస్తరణకు సామ్రాజ్యవాదుల కవ్వింపుచర్య అని ప్రకటన

పెకింగ్, ఫిబ్రవరి 20 :

**ఉత్తర లావోస్‌లోని ఫాంగ్ సావెలోకల చైనా దౌత్యకార్యాలయంపై అమెరికా విమానదాడి జరిపింది అని చైనా అరోపిస్తూ ఇందుకు తీవ్రనిరసన తెలియజేసింది.**

అమెరికాకు చెందిన నాలుగు జట్‌పైటర్ విమానాలు మొన్న ఫాంగ్‌సావె పట్టణంపై దాడి జరిపిన సందర్భంలో చైనా దౌత్య కార్యాలయానికి చాల నష్టం కలిగిందనీ చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

లావోస్‌లోని చైనాదౌత్యకార్యాలయాలపై అమెరికా విమానాలు దాడి చేయడం ఇది మూడవసారి అని పేర్కొన్నది.

ఇది ఇండోచైనాలో యుద్ధాన్ని విస్తృతం చేయడంలో అమెరికా సామ్రాజ్యవాదులు, వారి అనుచరులు చైనీస్ ప్రజలపై సాగిస్తున్న మరొక కవ్వింపు చర్య అని ఈ ప్రకటన తెలిపింది.

వియన్‌టియన్‌లోని లావోసియన్ అధికారులు తమ ప్రజల అభిమతానికి విరుద్ధంగా అమెరికా సామ్రాజ్యవాదులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, వారు జెనీవా ఒప్పందాలను ఉల్లంఘిస్తున్నారని ఈ ప్రకటన తెలిపింది.

అమెరికా విమానాలు చైనా సరిహద్దుకు 20 మైళ్ల దూరంలోఉన్న ఫాంగ్‌సావె నగరానికి తూర్పు ప్రాంతంలో ఎనిమిది బాంబులు పడిలినవని సమాచారం వార్తా సంస్థ పేర్కొన్నది. చైనా రాయబార కార్యాలయంపై ఇవి 600 తుపాకీగుండ్లుపడిలినవని తెలిపింది.

థాయిలాండ్‌ను స్థావరంగా చేసుకొన్న అమెరికన్ విమానాలు లావోస్‌లోని తటస్థ దళాలకు స్వయంగా ఉపయోగించబడుతున్నవని లావోస్‌లోని కమ్యూనిస్టు అనుకూల వర్గాలవారు చెప్పారు.

ఫీకర్ ప్రాంతంలోని తమ కీలక స్థావరంపై అమెరికా దాడిని నిరోధించేందుకు సమర్థమైన చర్యలు తీసుకోవలసిందిగా బ్రిటన్, రష్యాలను లావోస్‌లోని కమ్యూనిస్టు అనుకూల వర్గాలవారు కోరినట్టు తెలుస్తున్నది.

కమ్యూనిస్టు అనుకూలమైన నియోలావ్ హక్సా పార్టీలో తటస్థత నాయకుడు శ్రీ సౌవన్నా ఫౌమా లావోస్‌పై జెనీవా సభ సహాధ్యక్షులైన బ్రిటన్, రష్యాలకు ఫిబ్రవరి 10వ తేదీన పంపిన సందేశంలో పై విజ్ఞప్తి చేశారు.

## మద్య నిషేధం అమలు జయప్రదం కాలేదు

### మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి అభిప్రాయం

రాయ్‌పూర్, ఫిబ్రవరి 20—మద్యనిషేధ విధానం అమలులో జయప్రదం కాలేదని తమ వ్యక్తిగతాభిప్రాయంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా పేర్కొన్నారు.

మద్యపాన నిషేధంవలన లాభాలు వున్నవని శ్రీ మిశ్రా అన్నారు. అయితే జాతీయ విధానంగా దానిని రూపొందించాలని ఆయన పేర్కొన్నారు.

మద్యప్రదేశ్‌కు 12 కోట్ల రూపాయలు కేంద్రం ఇచ్చినట్లయితే తమ రాష్ట్రం సంపూర్ణ నిషేధాన్ని అమలు చేయగలదని లోక్ చందా సంఘానికి తమ రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## రు 11 లక్షలు అమ్మకంపన్ను బాకీ

### హైదరాబాదులో ప్రముఖ స్టాక్‌బ్రోకర్ అరెస్ట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 20: ఈ పట్టణంలో ప్రముఖ షేర్, స్టాక్ బ్రోకర్ శ్రీ కపూర్‌చంద్ శ్రీ పాల్ దాదాపు రు 11 లక్షలు అదాయపు పన్నును చెల్లించనందుకు యీ నెల 17 న సివిల్ జైలులో పెట్టారు. అంతకు ముందు ఆయన హైకోర్టులో రిట్ దరఖాస్తు పెట్టారు కాని దానిని కొట్టివేశారు. రిట్ అప్పీలును కూడా కొట్టివేశారు.

హిందూ అవిభక్త కుటుంబంనుంచి బాకీ రాబట్టేందుకు ఆ కుటుంబ యజమానిని అరెస్టుచేసే వీలులేదని ఈయన పెట్టిన రిట్ దరఖాస్తును కూడా న్యాయస్థానం కొట్టివేసింది. అందువల్ల యీయనను సివిల్ జైలులో నిర్బంధించారు.

## శ్రీ సావర్కార్ ఆరోగ్య స్థితి

బొంబాయి, ఫిబ్రవరి 20: విప్లవయోధుడు, హిందూమహాసభ నాయకుడు శ్రీ వి. డి. సావర్కార్ ఆరోగ్యస్థితి గత రాత్రి అందోళనకరంగా పరిణమించింది. నేటి తెల్లవారుజామున ఆయనకు నిద్రపట్టింది. ఉదయం వరకు నిద్ర లేవలేదు. ఆయన స్థితి ఇంకా అందోళనకరంగానేవుంది. గత రెండేళ్లుగా ఆయన మంచం పట్టవున్నారు. గత 17 రోజులుగా నోటి నీరు మినహా మరే ఆహారం తీసుకోనలేదు.

# రష్యా కొత్తపంచవర్ష ప్రణాళిక కొత్తధోరణి

## మోటారుకార్లు, టెలివిజనులు, రిఫ్రిజిరేటర్ల ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం

మాస్కో, ఫిబ్రవరి 20: సోవియట్ ప్రజలకు ఎక్కువ జీతాలిచ్చి టెలివిజన్ సెట్లు, రిఫ్రిజిరేటర్లు, కారులు ఇచ్చివారి జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ఉద్దేశించిన కొత్త ప్రణాళికను రష్యా నేడు ప్రకటించింది.

జాతీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఉద్దేశించిన అయిదేళ్ల ప్రణాళికలో ఈ లక్ష్యాలు ప్రకటించబడినవి. సోవియట్ కమ్యూనిస్టు పార్టీ విధానాలను రూపొందించే కేంద్ర సంఘం నేడు సమావేశమై ఈ ప్రణాళికను ఆమోదించింది.

ఈ ముసాయిదా ప్రణాళిక పెట్టుబడిదారులతో ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి సోవియట్ ఉన్నత ప్రమాణాలను అందుకోగలదని ప్రపంచ విప్లవ పథంలో దాని ప్రభావం అధికంగా వుంటుందని దానిలో పేర్కొనబడింది.

రాగల అయిదేళ్ల కాలంలో చిప్పకార్ల ఉత్పత్తి నాలుగురెట్లు పెరుగగలదని ఆశిస్తున్నట్లు ప్రణాళికా వ్యూహకర్తలు పేర్కొన్నారు. టెలివిజన్ పెట్ల ఉత్పత్తి రెట్టింపు కాగలదని, రిఫ్రిజిరేటర్ల ఉత్పత్తి మూడింతలు కాగలదనీ, ఆహారోత్పత్తి కూడా బాగా పెరుగగలదని రాగల అయిదేళ్ల కాలంలో పరిశ్రమలు, ఆహారోత్పత్తి 40 శాతం పెరుగగలదనిఈ ప్రణాళికలో సూచించబడివుంది.

## సుబ్రహ్మణ్యం ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

క్రమం దీనివల్ల దెబ్బతింటుందని ఆయన అన్నారు.

అక్టోబర్, నవంబర్‌లో కొత్తపంట వచ్చిన తర్వాతనే ఈ విషయంలో విధాన నిర్ణయం తీసుకొనడం సాధ్యమని ఆయన అన్నారు.

రాష్ట్ర మండలాల విషయంలో అనిశ్చిత పరిస్థితి కల్పించినట్లయితే ఆంధ్ర, మద్రాసులలో ప్రాక్యూర్‌మెంట్‌లో చిక్కులకు దారి తీస్తుందని ఆయన చెప్పారు.

కేరళ ఆహార సంక్షోభాన్ని తాను ఎదుర్కొంటున్న తీరుపై విమర్శలను గురించి ఆయన ప్రస్తావిస్తూ, రాష్ట్రానికి తోడ్పడేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి దురదృష్టవశాత్తు హర్షింపబడడం లేదని, కేరళ రాష్ట్రం అంతటా రేషనింగ్ ఉన్నందువల్ల, కొన్ని ఇతర రాష్ట్రాల కంటే ఇదే మెరుగని అన్నారు. ఇప్పట్లో తాను కేరళ వెళ్లే ఆలోచన లేదని ఆయన చెప్పారు.

లక్షకు పైగా జనాభా గల పట్టణాలన్నింటిలోను చట్టబద్ధమైన రేషనింగ్ ఎప్పుడు ప్రవేశ పెడతారని ప్రశ్నించగా, దశలవారీగా ఇది జరగవలసి ఉందని ఆయన అన్నారు. కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఈ విషయంలో చిక్కులు ఎదుర్కొంటున్నట్టు ఆయన చెప్పారు.

ఆహార సంస్థను రద్దు చేసే అవకాశం కలదా ? అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, దానిని పటిష్టం చేయడం జరుగుతుందని చెప్పారు. మండలాల పద్ధతి రద్దు చేస్తే, ఈ సంస్థ పాత్ర ఏమిటి ? అని ప్రశ్నించగా, అప్పుడు ఈ సంస్థ వాణిజ్యాన్ని నిర్వహిస్తుందని తెలిపారు.

మరొక ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ, జిల్లా స్థాయిలోను, తాలూకా స్థాయిలోను తీవ్రమైన కంట్రోలు ఉంటే తప్ప సుత్త పద్ధతి ప్రాక్యూర్‌మెంట్ సాధ్యం కాదని ఆయన అన్నారు. మండలాల పద్ధతిపైనే గత్తపద్ధతి ప్రాక్యూర్‌మెంట్ సాధ్యమని ఆశిస్తున్నారు.

## శాస్త్రిపై రష్యా పత్రికే తాష్కెంట్ ప్రకటనకు మూల కారణం

### గోల్వాల్కర్ ఆరోపణ

కాలికట్, ఫిబ్రవరి20:తా స్కెంట్ ప్రకటనపై సందేహంచేయవలసిందిగా శ్రీ శాస్త్రిపై సోవియట్ యూనియన్ ఒత్తిడి చేసి ఉంటుందనీ, అలా జరగనిపక్షే శ్రీ శాస్త్రి వంటి మహాత్మర రాజకీయవేత్త, దేశానికి పెక్కువిధాలుగా పనికిరావైన ఆచ్చందంపై సంతకాలు చేసిఉండేవారే కదనీ, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం అధినేత శ్రీ ఎమ్. యస్. గోల్వాల్కర్ నిన్న ఇక్కడ అన్నారు

## నేపాల్ ఆస్థానకవి కాలధర్మం

కాట్మాండు, ఫిబ్రవరి 20: 82 సంవత్సరాల వయస్సుగల నేపాల్ ఆస్థానకవి శ్రీ లేఖనాథ్‌పౌడ్యాల్ నిన్నను స్వగృహంలో కాలధర్మం చెందారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు వున్నారు. అన్నారు.

## సస్యరక్షణ ప్రవీణులకు శిక్షణ తరగతులు

### విజయవాడలో ఏర్పాటు

విజయవాడ, ఫిబ్రవరి 20—భారత దేశంలోని జమ్మూ—కాశ్మీర్‌తో పాటు వివిధ రాష్ట్రాలలోని సస్యరక్షణ ప్రవీణులకు ఇక్కడ 23 వ తారీఖునుండి నాలుగురోజులపాటు ప్రత్యేక శిక్షణ తరగతులు జరుగుతాయి. పరిశోధన సంస్థలలోనూ ప్రయోగశాలలలో నిర్వహించబడుతున్న ఈ శిక్షణ తరగతులలో సుమారు 90 మంది శిక్షణ పొందుతారు. 2—వ తారీఖు ఉదయం 9—30 గంటలకు భారత ప్రభుత్వ విద్యాశాఖ కమిషనర్ (వ్యవసాయశాఖ) శ్రీ డి. పట్టాభిరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. భారత ప్రభుత్వ లహార వ్యవసాయ శాఖలోని వున్నతోద్యోగులు ప్రవీణులు, కేంద్ర పరిశోధన సంస్థలలోని ప్రతినిధులు, ఆంధ్రప్రభుత్వ వ్యవసాయశాఖాధికారులు శిక్షణనిస్తారు. ఈ శిక్షణలో క్రిమికీటకాలు, అడవులలో పెట్టడం, పరిపంట రోగాలు మొదలగు అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ టి. వి. రమణారెడ్డి ఈ శిక్షణ తరగతులను అనుగుణమైన ఏర్పాటన్నీ శ్రద్ధగా నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంలో ఆంధ్ర దేశంలో అధిక ఆహారోత్పత్తి, సస్యరక్షణమొదలగు విషయాలలో జరిగిన కృషిని వివరించే శాస్త్రీయ ప్రదర్శనాన్ని కూడా ఈ సందర్భంలో ఏర్పాటు చేస్తున్నారు.

కొలంబో, ఫిబ్రవరి 20 : సిలోన్ ప్రధాని శ్రీ బండారునాయకే సోమవారి 1 నుండి యుద్ధానంతరం అమెరికాకు ఒకటిలేదు వెళ్లారు.






## శ్రీ ఆరుద్ర, శ్రీమతి జానకిగార్లకు సన్మానం

### సత్యకళా నికేతన్ తృతీయ వార్షికోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 20 :

"తెలుగువారికి మహాప్రాణమైన సాహితీ తరిత్ర ఉంది. ఆ చరిత్ర అంతా నేడు ప్రజలముందు పెట్టటం తెలుగు చలనచిత్ర నిర్మాతల విధి. శ్రీ రామిరెడ్డి ఆందుకు కొంత కృషిచేస్తున్నారు అని ఈ సాయంకాలం ఇక్కడ హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన సత్యకళానికేతన్ తృతీయ వార్షికోత్సవ సందర్భంలో సన్మానితులకు సత్రభ్యాతనిస్తూ శ్రీ ఆరుద్ర ప్రకటించారు.

ఆరుద్రతోపాటు ప్రఖ్యాత సినీనటి శ్రీమతి ఎమ్.జానకిని, సత్యకళానికేతన్‌వారు నిర్వహించిన సాంఘిక నాటకరచనా పోటీలో ఉత్తమ రచనగా పరిగణింపబడిన, 'ఆరాధన' రచయిత శ్రీ ఓ. సిద్ధేశ్వర్‌ను సన్మానించిన ఈ వార్షికోత్సవ సభకు అనేకమంది కవులు రచయితలు హాజరైనారు. ఆరుద్ర, జానకిగార్లకు సన్మానపత్రాలు సమర్పింపబడ్డాయి.

అధ్యక్షులు శ్రీ వి. ఎస్. శాస్త్రి స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ వి.వి. రమణమూర్తి వివేదిక సమర్పించారు.

ఈ వార్షికోత్సవ సందర్భంలో 6గురు విద్యార్థులకు ఉపకార వేతనాలు క్రింద సత్యకళా నికేతన్ తరపున సుమారు రు. 1000 లు బహూకరించబడింది. యోగ్యతలో కొప్పత్యం ఉన్న విద్యార్థికి భంగారు పతకం బహూకరించారు. సాంఘిక నాటక రచనా పోటీలో ఉత్తమ నాటకం 'ఆరాధన' రచించిన శ్రీ సిద్ధేశ్వరకు రు. 216 లు సమర్పించి సన్మానించారు.

శ్రీమతి జానకికి, శ్రీ ఆరుద్రకు కాశ్మీరు శాలువలు బహూకరించి సన్మానించారు.నూతన పత్రాలుకూడా బహూకరించారు.

ఈ సందర్భంలో ప్రదర్శించిన ప్రత్యేక సంచికను శ్రీమతికె.రామలక్ష్మిఆవిష్కరించారు. శ్రీయుతులు కె. రామభద్రరావు, తుర్లపాటి కుటుంబరావు, కోట సత్యరంగయ్య శాస్త్రి, ఎల్లోరా, కె. భగవానులు సన్మానితుల ప్రతిభావిశేషాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు. సభాధ్యక్షులను, వక్తలను 'సత్యమేతన్'వారు పండిత శాలువలతో సత్కరించారు.

తమకు చేసిన సన్మానానికి కృతజ్ఞత ప్రకటిస్తూ శ్రీమతి జానకి "నేను తెలుగు చలనచిత్రరంగానికిగాని, నాటకరంగానికిగాని సేవగాని, సాధించిన విజయంకాని ఏమీలేదు. కళాసేవ నిరంతర సాధనేకాని, సాధ్యంకాదు. కళాకారునికి సంతృప్తి అంటూ ఉండకూడదు. సంతృప్తిపొందితే కళాభివృద్ధి ఎంతోటుంటుందన్నమాటే" అన్నారు. తమను తెలుగు చలనచిత్రరంగంకన్నా కన్నడ చలనచిత్రరంగం తమిళ నాటకరంగం, ఎక్కువగా ఆదరించడమని, తెలుగు చిత్రరంగంలో ఆదరణపొందలేకపోవటం తమ దురదృష్టం అన్నారు.

శ్రీ ఎం.ఎస్. తాలుకు దుర్యోధనుని పాత్రధారి సంబంధం ఏకపాత్రాభినయం చేశారు. అనంతరము 'ఆరాధన' నాటకం ప్రదర్శింపబడింది.

శ్రీ కప్పగంతుల మురళీమోహన్ వందన సమర్పణచేశారు.

—:o:—

## హంగరీ ప్రధాని ఢిల్లీరాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—భారత దేశంలో తొమ్మిదిరోజుల అధికార పర్యటనకొరకు నేడు ఇక్కడకు వచ్చిన హంగరీ ప్రధాన మంత్రి శ్రీ జ్యూలా కల్లాయ్‌కి పాలం విమానాశ్రయంలో మనంగా స్వాగతం ఇచ్చారు.

# రాజధాని వార్తలు

## శ్రీ సుందరయ్యకు నేటితో పెరోల్ ముగింపు

### గడువు పొడిగించమని కోరనట్లు ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19: వారం రోజుల పొడిగించిన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య పెరోల్ గడువు రేపు ముగుస్తుంది. 20 వ తేదీ మధ్యాహ్నంకల్లా వీరు ముషీరాబాద్ జైలులో వుండాలి. పెరోల్ గడువును ఇంకా ఎక్కువ చేయమని కోరుతారా అని విలేకరులు అడుగగా, నా ఆరోగ్యం బాగానే ఉందనీ, అడుగనీ, శ్రీ సుందరయ్య అన్నారు.

శ్రీలో తాను రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌ను, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కలుసుకుంటి కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదలచేయమని అభ్యర్థించానని, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కూడా కలుసుకొని విడుదలగురించి, డిటెన్యూల కుటుంబాలకు అలవెన్సుల గురించి చర్చించగలనని శ్రీ సుందరయ్య తెలియచేశారు. మాస్కోలో ఉదయం కంటిదగ్గర పెద్ద శస్త్రచికిత్స అవసరమని కాని దానివలన తమ జీర్ణశక్తి కుడలేదని శ్రీ సుందరయ్య చెప్పారు.

## శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య యీ నెల 22 వ తేదీ మధ్యాహ్నం బయలుదేరి రాత్రికి కెనడా చేరుతారు. ఆ రాత్రి అక్కడ ప్రభుత్వ అతిథి గృహంలో మకాం చేస్తారు. 23 వతేదీ అక్కడినుంచి బయలుదేరి ఘంటసాల చేరుతారు. ఆ రాత్రికి అక్కడవుండి 24 వ ఘంటసాలనుంచి పెదముత్తేవి చేరుతారు. ఆ రాత్రికి అక్కడేవుండి 25 ఉదయం ఘంటసాల మీదుగా మచిలీపట్నం చేరి తిరిగి అదేరోజు రాత్రికి ఘంటసాల చేరుతారు. 26, 27 తేదీల్లో, ఘంటసాలలో ఉండి 27 వ తేదీ సాయంకాలం కెనడా చేరుతారు. ఆ రాత్రి అక్కడ ప్రభుత్వ అతిథి గృహంలో బస చేసి 28 ఉదయం ప్రయాణమయి హైదరాబాద్, ఆ మధ్యాహ్నానికి చేరుతారు.

## శ్రీ డి. సంజీవయ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 19—కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, ఫిబ్రవరి 22 ఉదయం 10—50 కి ఢిల్లీ నుంచి విమానంలో శ్రీశైలం వస్తారు. కారులో ఆలేరు, విజయవాడ వెడతారు. కారులో విజయవాడనుంచి 23 వ తేదీన బయలుదేరి శ్రీశైలం వస్తారు. 24 వ తేదీన విమానంలో తిరిగి ఢిల్లీ వెడతారు.

## లంచం అడిగి పుచ్చుకొన్న సబ్‌ఇన్‌స్పెక్టరు పట్టివేత

### హైదరాబాద్‌లో సంఘటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19—హైదరాబాద్ జిల్లా, మనమరూదాకు చెందిన వెంకటరెడ్డి అనే వ్యక్తినుండి, ఒక కేసులో లంచం అడిగి పుచ్చుకొంటున్న సమయంలో, అవినీతి నిరోధక శాఖ, నగర విభాగంవారు, పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ మహమ్మద్ సిద్దీకి అన్నారిని ఆతని నివాసంలో పట్టుకొన్నారు. వ్యక్తిగత పూచీపై విడుదలచేసి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

* * *

తెనాలికి చెందిన శ్రీమతి పి. సూర్యకుమారి మొన్న 13వ తేదీన రవీంద్రభారతిలో "సుభద్రా కళ్యాణం" హరికథ గానం చేశారు.

ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌరసంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ అనంతరామన్ ప్రభృతులు తిలకించారు.

ఆ తర్వాత "ఆంధ్రప్రదేశ్" సాంస్కృతిక బృందాల ప్రచారం చేసేందుకుగాను ఈక్రింది అధికారులకు ఒక్కొక్కరికి, రు 200 విలువగల జాతీయ పతాకపు పట్టాలను శ్రీ అనంతరామన్ బహూకరించారు.

శ్రీ శ్రీనివాసరెడ్డి (జిల్లా ప్రజా సంబంధాల అధికారి హైదరాబాద్), శ్రీ పి. రామకృష్ణారావు (జిల్లా ప్రజాసంబంధాల అధికారి, ఏలూరు), శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తి (జిల్లా ప్రజా సంబంధాల అధికారి, గుంటూరు)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: శ్రీ శాంతిలాల్ ఎం.ఎల్.భాను అక్రాలో భారతరాయబారిగా నియమించారు. ఆయన ఇంతవరకూ బుడాపెస్ట్‌లో ఉంటున్నారు.

EDUCATIONAL

"Account Test (Andhra Pradesh) for; Executive Officers Subordinate officers parts I & II; P. W. D., Headmasters' Deputy Inspector's Test. Zilla Parishad Account Test. Postal Tuition Offered. Prospectus Free. Apply to; Account Test Institute, Egmore, Madras-8."

## పిఠాపురం మునిసిపాలిటీ

### టెండరు నోటీసు

ఈ దిగువ తెల్పిన సామానులు వగైరా 1966—67 సంవత్సరమునకు పిఠాపురం మునిసిపాలిటీ పన్నులు చేయుటకు సీలువేసిన టెండర్లు ది. 7—3—66 పాయంకాలము 4—30 గంటలోగా యీ దిగువ సంతకము దారుని చేరులాగున కోరబడుచున్నవి. షెడ్యూళ్ళు ఒకరూపాయి ఖరీదుతో పిఠాపురం మునిసిపల్ ఆఫీసునుండి పొందవలెను.

(1) స్టేషనరీ మరియు టైపురైటింగు సామానులు.
(2) జూస్లీకేటింగు సామానులు.
(3) ప్రింటింగు మరియు బైండింగు పనులకు
(4) కైటింగు సామానులు (వీధి దీపములు.)
(5) కాన్వర్సెన్సీ సామానులు.
(6) పైపుల దబ్బాలు.
(7) రోత్త నెట్టు బండ్లు.
(8) ట్రాక్టరు ఆయిల్సు.
(9) మలేరియా ఆయిల్ "బి" లేక దోమల నివారణకు పనియుక్తమగు ఆయిల్సు.
(10) రాళ్లు కిటికీవాయిలు.
(11) కొబ్బరినూనె మరియు సబ్బులు.
(12) పశువుల మేత.

(సం) వి. వెంకటసుబ్బయ్య,
కార్యదర్శి, పిఠాపురం మునిసిపాలిటీ.

## ఆదోని మునిసిపాలిటీ - టెండరు నోటీసు

ఈ క్రింద వివరింపబడిన పనులకు సీలువేసిన టెండర్లు 3—3—1966 తేదీ సాయంత్రము 4—00 గంటలవరకు ఈ క్రింది సంతకపుదారునికే కోరబడుచున్నవి. వివరములు దరఖాస్తుచేసి పొందవచ్చును.

| వరుస నెం. | పని వివరములు | కాలపరిధి | దరావతు సొమ్ము | షెడ్యూళ్ల అమ్మకము తేదీ | షెడ్యూళ్ల ఖరీదు |
|---|---|---|---|---|---|
| | | రు. | రు. | | రు. |
| 1. | కంబర్‌దిద్దిలోడ్డు తూరిభాగమును అభివృద్ధి పరుచుట | 10,600 | 530 | 19—2—66 నుండి 2—3—66 వరకు | 2/— |
| 2. | కంటోన్మెంట్ నెహ్రూ రోడ్డు ఉత్తర భాగమును అభివృద్ధి పరచుట. | 10,500 | 525 | డిటో | డిటో |
| 3. | పైపులు మరియు స్పెషల్స్ సప్లయి చేయుట. | | 250 | వివరములు దరఖాస్తుచేసి 19—2—66 నుండి 2—3—66 వరకు పొందవచ్చును. | |

ఆదోని, కర్నూలుజిల్లా } (సం) హరికిశన్, సెక్రటరీ & స్పెషలాఫీసర్.

ఆహ్లాదకరమైన సువాసన

మైసూరు చందన తైలము ప్రపంచములో కెల శ్రేష్ఠమైనది
శ్రేష్ఠతకు ప్రపంచములో అగ్రస్థానము పొందినది
మైసూరు ప్రభుత్వపు సీలు మరియు లేబిల్ గల
ఒరిజినల్ కంటెయినర్లలోనేవున్న అసలైన
చందన తైలమును తీసికొనండి.

★

ది మైసూరు గవర్నమెంటు
శాండల్ వుడ్ ఆయిల్ ఫ్యాక్టరీ
మైసూరు.

## మూడవప్రణాళికా పథకంగా బాహుదా నదిపై ప్రాజెక్టు

### ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19: చిత్తూరు జిల్లాలోని బాహుదానది ప్రాజెక్టుకై 1966లో లక్ష రూపాయలు ఖర్చుచేయటం జరుగుతుందనీ, మూడవ ప్రణాళికలోని పథకంగా ఈ ప్రాజెక్టు చేపట్టబడుతుందనీ, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

ఈ ప్రాజెక్టుకు, ఈ నెల 22వ తేదీన శంకుస్థాపన జరుగుతుందన్నారు.

ప్రాజెక్టు విషయమై వివరాలు పేర్కొంటూనికి కొంత వ్యవధి కావాలని నీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి కోరినందున శ్రీ టి. సీతారామయ్య ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై నేడు చర్చ జరుగలేదు

—:o:—

## చలనచిత్ర కళ అభ్యసించేవారికి ఉపకార వేతనాలు

### రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16: ఒక్కొక్కరికి సంవత్సరానికి 2 వేల రూపాయల ఉపకారవేతనాలు కలుగునట్లు ఆంధ్ర విద్యార్థులకు చలనచిత్ర పంన్థలో శిక్షణ పొందేందుకై యివ్వబడుతాయని నేడు శాసన సభలో కార్మిక రవాణామంత్రి శ్రీ గురవారెడ్డి తెలియజేశారు.

విద్యార్థులను ఎన్నిక చేయటానికై ఒక సంఘాన్ని కూడా నియమించారని ఆయన తెలియజేశారు. ఈ సంఘంలో ప్రజా సంబంధాల శాఖ డైరెక్టరు, విద్యాశాఖ డైరెక్టరు పాల్గొంటే విద్యాశాఖ డైరెక్టరు, విద్యాశాఖ ప్రతినిధి ఒకరు ఉంటారని ఏయే విద్యార్థులకు ఉపకారవేతనాలు యివ్వాలో నిర్ణయించేందుకు ఆ సంఘం త్వరలో సమావేశమవుతుందని ఆయన చెప్పారు.

—:o:—

## కాంగ్రెస్‌లో స్వతంత్ర పార్టీ ఎం.ఎల్.ఎ. చేరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 19: శాసనసభ్యుడు శ్రీ సి. కె. వ్యాస అప్పారాయుడు స్వతంత్రపార్టీనుంచి రాజీనామా యిచ్చి, కాంగ్రెస్‌పక్షంలో చేరారని అధ్యక్షస్థానంలోవున్న శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఇవాళ శాసనసభలో ప్రకటించారు.

కరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డిగారు తూర్పుగోదావరి జిల్లా కరిశ్రమల యజమానుల సంఘ సమావేశంలో ప్రసంగించడానికి వచ్చినప్పుడు తీసిన ఫోటో.

## అదనపు పన్నుల వ్యతిరేకోత్సవాలు

### ఫిబ్రవరి 20 నుండి 26 వరకు : కిసాన్‌సమ్మేళన్ విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 16: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్లలో క్రొత్త పన్నులు వేయరాదని, రైతాంగంపై అదనపు కిస్తు భారం తగ్గించాలని, నిత్యజీవితపు అవసరవస్తువులు ఎరువులపై ప్రత్యక్ష పరోక్ష పన్నుల, లగ్గింపులని అవిరామధ్యాల కంట్రోళ్లలోనూ అన్ని రకాల కంట్రోళ్లను రద్దు పరచాలని బంగారు కంట్రోలు రద్దు చేయాలని ఫిబ్రవరి 20 నుండి 26 వరకు గ్రామ గ్రామాన సభలు జరిపి, అధిక పన్నుల కంట్రోళ్లకు వ్యతిరేక ఆందోళన జరిపి తీర్మానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పంపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళనం అధ్యక్షులు శ్రీ గొట్రాపాటి వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతుల, వ్యవసాయ కూలీల, మధ్యరకం ప్రజలు నిత్యజీవిత అవసరాల వస్తువుల ధరలు పెరిగిపోయిన పన్నుల భారం పెరిగిందని, కంట్రోళ్లవల్ల వ్యాయపైన ధరలు పన్నులు లభించక బ్లాకుమార్కెటులో పెరుగు ధరకు కొనుక్కోవాల్సి వస్తున్నదని ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

# రాష్ట్రవార్తలు

## ఉపాధ్యాయుల వేతనాలు పెంచాలి

### అమలాపురం సభలో మంత్రి శ్రీ రామవులు సూచన

అమలాపురం, ఫిబ్రవరి 15: ఉపాధ్యాయులకు సరిపడిన జీతాలు యివ్వనంటుల యితే విద్యా ప్రమాణం దెబ్బతింటుందని రాష్ట్ర పట్టిణ సర్వజ్ఞశాఖామంత్రి శ్రీ టి. వి. రామవులు ఇక్కడ పేర్కొన్నారు.

స్థానిక పురపాలకసంఘం ప్రాథమికోపాధ్యాయుల విద్యాసమావేశపు శ్రీ రామవులు ప్రారంభిస్తూ కాబోయేమండలిలో ఉపాధ్యాయుల ప్రాతినిధ్యాన్ని రద్దుచేసే ప్రతిపాదన ఏదీ రాష్ట్రప్రభుత్వం ముందు లేదని చెప్పారు. కాపు మిండలిలోని తమ సభ్యులద్వారా యిబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావలసిందిగా అయన ఉపాధ్యాయులకు సలహా యిచ్చారు. ఉపాధ్యాయవృత్తి ఉదాత్తమైనదని అయన అన్నారు.

ఉపాధ్యాయుల కనీస కోర్కెలను తీర్చాలని వ్యాయపైన హక్కుల కోసం పోరాటం తప్పుకాదని శ్రీ రామవులు వివరించారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల యిబ్బందులను తొలగించితీరాలని అయన అన్నారు. ప్రాథమిక విద్యను అభివృద్ధి, ప్రాధాన్యం యివ్వాలని శ్రీ రామవులు సూచించారు.

అంతకు ముందు అధ్యక్షస్థానం వహించిన అధ్యక్షుడు డాక్టర్ మంతా సుబ్బారావు, పురపాలకసంఘం కార్యదర్శి శ్రీ ఎ. సుందరరాజన్ మంత్రికి స్వాగతం చెప్పారు. వివిధ ఉపాధ్యాయసంఘం పేరు మంత్రిని పుష్పమాలాలంకృతుని గావించారు.

(బ్యాంకుల్లో సభకు దర్యాప్తు చేయించవలసిందని, పిన్నమ్మై ఫ్లోటింగ్ వంతెన నిర్మించవలసిందని కోరుతూ కొన్నీమీ అభివృద్ధి సంఘాలు మంత్రికి విజ్ఞాపన పత్రం సమర్పించారు.

డాక్టర్ మంతాసుబ్బారావు అధ్యక్షోపన్యాసమిస్తూ ప్రాథమిక విద్యలో ప్రభుత్వం రాజకీయోద్దేశ్యాల కోసం ఉండరాదని అన్నారు. సర్వశ్రీ పడింట్ల రామభద్రరాజు సి. హెచ్. గంగిశెట్టి, జి.సూర్యప్రకాశరావు (శాసనసభ్యులు) కె. తుంగారావు, ఎన్. ప్రభాకరావు, ఎం. లక్ష్మీకాంతమ్మ ప్రభృతులు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను మంత్రి సందర్శించారు. (స్వ. వి.)

## బంగారం బాండ్లలో మండపల్లి సమితి ప్రజల పెట్టుబడి

గుడివాడ, ఫిబ్రవరి 17—మండపల్లి పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ బొప్పన జోగేశ్వరరావు, బి. డి. ఒ. శ్రీ కె. బి. అప్పారావు గార్ల అధికార కృషి ఫలితంగా మండపల్లి సమితి ప్రాంతములోని గ్రామస్థులు ఇటీవల, 3169 గ్రాముల విలువగల బంగారపు బాండ్లను కొన్నారు. సమితి ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు చేయబడిన బహుమతి ప్రదానం సందర్భంలో ఈ విషయం వెల్లడి అయినది. ప్రాథమిక విద్యను అభివృద్ధి, ప్రాధాన్యం యివ్వాలని శ్రీ రామవులు సూచించారు.

అంతకు ముందు అధ్యక్షస్థానం వహించిన అధ్యక్షుడు డాక్టర్ మంతా సుబ్బారావు, పురపాలకసంఘం కార్యదర్శి శ్రీ ఎ. సుందరరాజన్ మంత్రికి స్వాగతం చెప్పారు. వివిధ ఉపాధ్యాయసంఘం పేరు మంత్రిని పుష్పమాలాలంకృతుని గావించారు.

(బ్యాంకుల్లో సభకు దర్యాప్తు చేయించవలసిందని, పిన్నమ్మై ఫ్లోటింగ్ వంతెన నిర్మించవలసిందని కోరుతూ కొన్నీమీ అభివృద్ధి సంఘాలు మంత్రికి విజ్ఞాపన పత్రం సమర్పించారు.

డాక్టర్ మంతాసుబ్బారావు అధ్యక్షోపన్యాసమిస్తూ ప్రాథమిక విద్యలో ప్రభుత్వం రాజకీయోద్దేశ్యాల కోసం ఉండరాదని అన్నారు. సర్వశ్రీ పడింట్ల రామభద్రరాజు సి. హెచ్. గంగిశెట్టి, జి.సూర్యప్రకాశరావు (శాసనసభ్యులు) కె. తుంగారావు, ఎన్. ప్రభాకరావు, ఎం. లక్ష్మీకాంతమ్మ ప్రభృతులు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను మంత్రి సందర్శించారు. (స్వ. వి.)

## కూరగాయల పెంపకం ఆవశ్యకత

### గుడివాడ సభలో వ్యవసాయాధికారి వివరణ

గుడివాడ, ఫిబ్రవరి 17: జిల్లా వ్యవసాయ అభివృద్ధి అధికారి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ నెల 12 వ తేదీన స్థానిక లైన్స్ క్లబ్ మహా సభలో హాజరుకావటం చేసి అవగాహనకు సమయంలో ప్రతి గృహస్థు పెరటి దొడ్లలో కూరగాయలు పెంచవలసిన అవశ్యకతను గూర్చి ప్రసంగించి, ఉత్తమంగా కూరగాయలు పెంచిన వారికి ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం, ఉగాది, ఆగస్టు 15 వ జన్మదినోత్సవం చేయబడునని, ఈసందర్భంలో వ్యవసాయశాఖ అధికారులు పెంపకందారులకు కావలసిన సలహాలను యిచ్చుటయేగాక ఉత్తమ విత్తనములు ఎరువులు కూడా సరైన రీతిలో చేయబడునని చెప్పారు. ఈ సమావేశమునకు డా. టి. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి కె. లక్ష్మణస్వామి వందన సమర్పణ చేశారు.

కృష్ణాజిల్లా జనవరి యాజమాన్యమున గుడివాడలో శ్రీ వెయ్యేట వెంకటరావు అధ్యక్షతను సమావేశం జరిగింది. శ్రీ వెంకటరావు, డా. శర్మ, మహిళా వి. కృష్ణశర్మ మొదలగువారు తమ్మ్రంగాలు బట్టలమీద వివరిస్తూ మాట్లాడారు. (స్వ. వి.)

## అలంపురంలో పాఠశాల భవన ప్రారంభోత్సవం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 17: గడచిన వరం సమితిలోని అలంపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన శ్రీ పి.హెచ్.వి.పి. సూర్యారావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు సమితి అధ్యక్షుడు శ్రీ జి. వెంకట్రావయ్య అధ్యక్షత వహించారు. శ్రీ శివరామరాజు (గ్రామ ముఖ్యులు) స్వాగతం చెప్పారు.

ఎం.ఎల్.ఎ. శ్రీ పి. అప్పారావు ప్రసంగించారు.

రామాలు, పెదమరపిల్లి గ్రామాలలో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి శ్రీ మూర్తిరాజు శంకుస్థాపనచేశారు.

ముద్దాపురంలో పాఠశాల భవనానికి సమితి అధ్యక్షుడు శ్రీ జె. వెంకట్రావయ్య శంకుస్థాపన చేశారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయం పిహెచ్. డి. డిగ్రీలు

వాల్తేరు, ఫిబ్రవరి 16 : శ్రీ కె. మధుసూదనరావుకు భౌతికశాస్త్రంలోను, శ్రీ ఎల్. ఎస్. ఆర్. కృష్ణశాస్త్రికి ఇంగ్లీషులోను పిహెచ్.డి. డిగ్రీలు అర్హులుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ ప్రకటించింది. శ్రీ ఎ. ప్రసన్నకుమార్ రాజకీయ శాస్త్రంలో ఎం.ఎ. (అనర్స్) డిగ్రీకి అర్హుడుగా ప్రకటించారు.

అందజేశారు. బి. డి. ఒ. శ్రీ కే. జి. అప్పారావు బంగారపు బాండ్లను తీసికొని వారి జాబితాను సమితులకు చదివి వినిపించారు. (స్వ.వి.)

## బందరులో ఆదిభట్ల నారాయణదాసు వర్ధంతి

బందరు, ఫిబ్రవరి 15—శ్రీ కృష్ణమండలి వారాయణదాసు హరికథా గాన కళా పరిషత్తు ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో 13 వ తేదీనుండి నిర్వహించుచున్న శ్రీమద్భాగవత సప్తాహ ఉత్సవాలు నేటితో పూర్తయ్యాయి. 13 వ తేదీ ఉదయం శ్రీ నారాయణదాసు చిత్రపటాన్ని ఊరేగించారు. పూజాదికములు, బృందగానం, శ్రీ అమ్మంగి రంగదాసు భాగవతరుచే హరికథ జరిగాయి. సాయంత్రం శ్రీ పన్నాల దేవుగోపాలరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీ విజ్ఞ ప్రసిద్ధ శ్రీ రంగారావు, శ్రీ లెల్లాకుల వెంకటేశ్వరగుప్త భాగవతార్ ఉపన్యసించారు. రాత్రికి శ్రీ పాదుగు పాండురంగదాసు భాగవతార్ హరికథ జరిగింది.

14 వ తేదీ, శ్రీమతి నైనా మణిరాణి భాగవతారిణిచే హరికథ, కేసారపు కళా అసిస్టెంటు కమిషనర్ శ్రీ జె. వెంకట్రావు అధ్యక్షతను సభ, శ్రీయుతులు పేరి లక్ష్మీ నారాయణ భాగవతులు, పెద్దింటి సూర్యనారాయణ దీక్షితులను ఉపన్యాసాలు, శ్రీ కడలి వీరదాసుచే హరి కథ చెప్పబడింది.

15 వ తేదీ శ్రీ దుర్భా వెంకటశాస్త్రి భాగవతార్ హరికథా గానములో కార్యక్రమాలు ప్రారంభించారు. శ్రీ కాశీనాథుని పూర్ణ మల్లి భాగవతము లభ్యక్షతన సభ జరిగింది. శ్రీ ఎ. యస్. లక్ష్మి ప్రసంగించారు. శ్రీయుతులు పాతూరి మధుసూదనరావు భాగవతార్, అమ్మంగి విశ్వనాథ భాగవతులు హరికథా గానము వినిపించారు.

ఈ కార్యక్రమాల్లో, వాయులీనంలో పద్మశ్రీ కొప్పర్తి నరసింహారావు, పద్మశ్రీ గద్దె రాఘవయ్య, వీరేశ్వరరావు విష్ణుమూర్తి, అయి సంపూడి వెంకటేశ్వరరావు, పేరాబత్తుల సీతాపతిరావు, శ్రీ పి. సీనయ్య, మృదంగంలో, రావి గోపాల కృష్ణయ్య, పారె సత్యనారాయణ, కొమ్ము లక్ష్మీ నరసింహారావు, గుండాబత్తుల నాగేశ్వరరావు, అమ్మంగి మురళి, బుర్రా విజయ రామయ్య, పల్లపట్ల సూర్యనారాయణ పాల్గొన్నారు. (స్వ.వి)

## అనావృష్టి ప్రాంతాల్లో బావుల త్రవ్వకం

### —రెవెన్యూమంత్రి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19 : తీవ్ర అనావృష్టి సంభవించిన ప్రాంతాలలోను, ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణాలలోను భారీయెత్తున వ్యవసాయదారులు త్రవ్వే ప్రతిపాదనలను వ్యవసాయశాఖవారు ప్రోత్సహించాలని రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి విన్నవించారు.

ప్రభుత్వం త్రవ్వించిన బావులను ప్రభుత్వం తమ అజమాయిషీలోనే వుంచుకొని, నిర్వహించాలని, అయితే వాటిమీద లబ్ధిపొందే వారికే భూమిపన్ను విధించాలని అయన అన్నారు. ప్రైవేటు వ్యవసాయ కమతాలలో బావుల త్రవ్వడానికి అవసరమైన భూమిని ప్రభుత్వం సమకూర్చవచ్చునని శ్రీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ బావులలో లభించే నీరు పొదుపుగా పారుదలకు వ్యవసాయ దారులకుకూడా యివ్వవచ్చని మంత్రి చెప్పారు.

పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలోబావుల త్రవ్వడం శాఖను గురించి శ్రీ రామచంద్రారెడ్డి సమర్థించి, ఆ శాఖవారు కొంతప్రయోజనకరమైనవని చేశారని, ఆ శాఖను యివ్వాలని పునరుద్ఘాటించవచ్చని అన్నారు.

భారీయెత్తున బావుల త్రవ్వకంద్వారా నీటి పారుదల సౌకర్యాలు కలిగించడానికి నీటిపారుదల శాఖ ఏర్పాటు చేయవలసిందని శ్రీ రామచంద్రారెడ్డి అభిప్రాయం వ్యక్తపరిచారు.

రాష్ట్రంలో అనావృష్టివల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో కార్మికులద్వారా బావులను త్రవ్వేందుకు ప్రభుత్వం ఉద్దేశించిన పథకానికి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటనలోచ్చం చేస్తూ ఇలాఅన్నారు: "వ్యక్తిగతంగా బావులుత్రవ్వించుకొనడంలో వ్యవసాయదారులు వ్యయప్రయాసలకు లోనవుతున్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని ఒక సంస్థ పూర్తిగా చెప్పాలంటే పథకాలు పొందవచ్చును. వ్యవసాయదారులు వ్యక్తిగతంగా యిచ్చే సబ్సిడీలు బ్యాంకులద్వారా చెల్లించే తగిన ఫలితం అభించడంలేదు.

"బావుల త్రవ్వకంలో ప్రతిఫలదృష్టి ఎత్తివేయబడుగాని జీవ పరిశతాన్ని లగ్గించాలి. ఇటువంటి వ్యవహారాలలో శాఖవారు డబ్బును దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు మొత్తంమీద చేయూతనివ్వాలి అన్నదృష్టిలో చెయ్యవలెనని" అన్నారు.

హైదరాబాదు 12 మైళ్ళలోని కంటాల గ్రామములోనే ఈ పథకానికి మంత్రి శ్రీకారోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు నీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షులుగా వుండి, బావుల త్రవ్వకం పథకాన్ని అయన ప్రారంభిస్తూ, ఈ సౌకర్యాన్ని పేదరైతులు విస్తారంగా వినియోగపరచుకోగలరని కోరారు.

బావుల త్రవ్వకం పథకానికి ప్రభుత్వం నడ్డికి యిచ్చేవిధంగా ప్రచారములు తయారు చేయవలసిందని శ్రీ సుబ్బారెడ్డి వ్యవసాయ శాఖ డైరెక్టర్‌ను కోరారు. ప్రజల్లో పథకం రైతులు బావులు త్రవ్వేందుకు యంత్రాలను వడ్డీకు తీసుకోవలసి వుంది. కంటాలగ్రామ వాసికి లోనులు 40 శాతం పాయలు ఖర్చు అవుతుంది. పేదరైతులకు ఈ మొత్తం చెల్లించే శక్తి లేదు, ఈ పథకం లక్ష్యం పేదరైతులకు చేరాలంటే ఉచితసబ్సిడీపైన ప్రభుత్వమే చేపట్టాలని మంత్రి అన్నారు.

ప్రభుత్వం పేదలకు ఉద్దేశించిన పథకాలు సరిగా పరిచారు. సెక్యూరిటీ, ఋణ కార్యక్రమాలు అమలులో వున్నాయని, అయితే వాటి లాభం తాము పొందడంలేదని రైతులు తరచు ఫిర్యాదు చేస్తున్నారని అయన అన్నారు.

4, 5 ఎకరాలగల రైతులకు బావిపుల్లు యిలితే, అనావృష్టి దెబ్బతిన్న ప్రాంతాలలో నీటిపారుదల సమస్య పరిష్కారం కాగలదని శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

—:—

## విజయవాడ మైక్ ఓనర్సు అసోసియేషన్

విజయవాడ, ఫిబ్రవరి 16 : విజయవాడ మైకు సౌండ్సు అసోసియేషన్ సర్వసభ్య సమావేశం కొత్తపేట ఆంధ్రా కార్యాలయంలో శ్రీ మరుపిళ్ల చిట్టి అధ్యక్షతన సమావేశమై (శ్రీయుతులు పేరిశెట్ల వెంటయ్య (అధ్యక్షులు), పినగుల వెంటయ్య (ఉపాధ్యక్షులు), దోకుపర్తి భాస్కరరావు (ప్రధాన కార్యదర్శి), కంచేటి సమారావు (సహాయ కార్యదర్శి), బొడ్డు అప్పారావు (కోశాధికారి) గార్లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మరికొందరిని నియమించుటకు అధ్యక్షుడికి అధికారమిస్తూ తీర్మానం చేశారు.

పురపాలక సంఘ సభ్యులు శ్రీయుతులు పాతూరి చిన్నా, కిలారి వెంకటేశ్వర్లు సంఘ పరిధిబాధలను వివరించారు. శ్రీ చిన్నా నాయుడిగారు ఎమ్.పి.పి. కలుసుకోవాలని తీర్మానించారు.

—:—

హైదరాబాద్, ఫిబ్రవరి 16: 1965 సంవత్సరానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రయోజనకరమైన భిన్నంగా రు 13,251.71 లభించినట్లు తేలినట్లు. ఈ విషయం నేడు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ పి. వెంకటేశ్వరరావుకు తెలిపారు. పూర్తి సమాచారంలో తెలియజేశారు.

## దినఫలం

మాసిన వ్యవహారాలకు: ఫిబ్రవరి 21 సోమవారం— సాయంత్రం 6.47 వరకు తిథి పంచమి కాదు. తరువాత పంచమి. సాయంత్రం గం. 4.36 వరకు నక్షత్రం పంచమి. తరువాత పంచమి కాదు. 22 మంగళవారం— తిథి పంచమి. రాత్రి గం. 7.25 వరకు నక్షత్రం పంచమి కాదు. తరువాత పంచమి.

ప్రయాణాలకు: ఫిబ్రవరి 21 సోమవారం సాయంత్రం 6.47 వరకు తిథి పంచమి కాదు. తరువాత పంచమి. సాయంత్రం గం. 4.36 వరకు నక్షత్రం సామాన్యం (అమృతయోగం పంచమి.) తరువాత పంచమి కాదు (మరణయోగం పంచమి కాదు.) 22 మంగళవారం— తిథి పంచమి. రాత్రి గం. 7.25 వరకు నక్షత్రం పంచమి కాదు.) కాలయోగం పంచమి కాదు.) తరువాత సామాన్యం (సిద్ధయోగం పంచమి)

(పర్జన్యము, దుర్ముహూర్తము, గమనించవలెను.)

జన్మదినము: ఫిబ్రవరి 21— ఈ సంవత్సరం మీరు చేసే ప్రయత్నాలన్నీ విశేషమైన ప్రయోజనం వెంటనే కనిపించకపోయినా భవిష్యత్తులో లగిన ఫలితాన్ని పొందగలరు. వృత్తి వ్యాపారా

# పచ్చి ఏడాది దేశానికి చాలా గడ్డు కాలం

## ఆహార సమస్యపై ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలని ఇందిరాగాంధి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 :

దేశ స్వాతంత్ర్యప్రాప్తి అనంతరకాల మంతటిలోకి రానున్న సంవత్సరం అత్యంత క్లిష్ట సమయం కానున్నదని ప్రధాని ఇందిరాగాంధి నిన్న హెచ్చరించారు.

నేడు దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఆహారం అని ఆమె అన్నారు.

స్వర్గీయ రఫీ అహమద్ కిద్వాయ్ జయంతి సందర్భంగా ఏర్పాటైన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆహారం కొరత అనేది ఏదో ఒక ప్రాంతానికి పరిమితమైనదికాదని దేశమంతటికీ చెందిన సమస్య అనీ ఆమె అన్నారు.

కేరళలో ఆహారసమస్యపట్ల వ్యక్తపడుతున్న ఆందోళన పట్టతులను ఖండిస్తూ, "అట్టే ఎత్తుగడలవల్ల సమస్యలెలా గట్టెక్కేదీ" ప్రధాని స్పష్టీకరించారు.

రెండు పంట కాలాలమధ్య ఆహార విధానాన్ని మార్చటం సాధ్యపడదనీ, దిగుమతులద్వారా లభించే ఆహారధాన్యాల సద్వినియోగం గురించి యత్నించాలనీ, తగు విధంగా సర్దుబాట్లు చేసుకొనటానికి ప్రజలుకూడా ప్రయత్నం చేయాలనీ ఆమె అన్నారు.

ప్రత్యామ్నాయ పదార్థాలు సమృద్ధిగా ఉన్నాయనీ, తరగు ఉన్న పదార్థాలకుమారుగా వాటిని వాడాలనీ ఆమె సూచించారు.

ప్రస్తుత ఆహార సమస్యను అధిగమించటంలో, ప్రజలు తమ తిండి అలవాట్లను మార్చుకోవటం, అవసరానికి మించి కొనుగోలు చేయకపోవటంద్వారా ప్రభుత్వంతో సహకరించాలని ఆమె విజ్ఞప్తిచేశారు. పట్టణాలలోని ప్రజలు ఈ పద్ధతుల ద్వారా సహకరించవచ్చు.

పట్టణ ప్రజల కొనుగోలుశక్తి పెరిగిన ఫలితంగా గ్రామీణ ప్రాంతాలలోని ఆహార ధాన్యాలు పట్టణాలకు తరలింపబడుతున్నాయనీ, గ్రామాలలో కొరత ఏర్పడుతుందనీ, ఆమె అన్నారు. ఈ పరిణామంవల్ల పేద ప్రజలు ఇక్కట్లకు గురిఅవుతున్నారు.

గ్రామీణ ప్రాంతాలలో ధాన్యాల కొరత ఏర్పడకుండా చేయటానికై ప్రభుత్వం కృషి చేస్తుంది.

గ్రామీణ ప్రాంతాలలో బీదస్థితిలో ఉన్న తల్లులకు, పిల్లలకు పాలు, విటమిన్‌మాత్రలు పంచిపెట్టాలనికూడా ప్రభుత్వం సంకల్పించింది. దేశానికి వినత్కర పరిస్థితి ఏర్పడినందున ఆ పథకాన్ని వాయిదావేయటం జరిగింది. ఇప్పుడు దానిని చేపట్టటం జరుగుతుంది.

యుద్ధ కృషివలెనే దారిద్ర్య నిర్మూలనకు కూడా ప్రాధాన్యతనీయవలసి ఉన్నది. స్వాతంత్ర్య ప్రాప్తి అనంతరము దేశప్రజలలో పలువురు పురోగమించారు. కాని పెక్కు గ్రామాలలో అది జరుగలేదు. దురదృష్టవశాత్తు వ్యవసాయ కార్మికులు దుర్భరస్థితిలో ఉన్నారు. దారిద్ర్యాన్ని నిర్మూలించటానికి ప్రభుత్వం దృఢంగా సంకల్పించింది.

"నంచన్ను"లను బీదలుగా చేయటంద్వారా ఆ లక్ష్యాన్ని సాధించజాలము. బీదల స్థాయి పెంపొందించాలి.

దేశంలో ఆహార సమస్య కొత్తదేమీకాదు. ఏదో ఒక ప్రాంతంలో క్షామం ఏర్పడని సంవత్సరమేలేదు. స్వాతంత్ర్య ప్రాప్తి అనంతరం ఆహారోత్పత్తి పెరిగినది. అయితే జనాభా పెరుగుదల, జీవనప్రమాణాలపుర్తి దృష్ట్యా పాడకం పెరుగుదల ఫలితంగా కొరతకూడా పెరుగుతూనే వచ్చింది. ఆహారధాన్యాల ఉత్పత్తికి తగిన భూమిలో కొన్ని చోట్ల ఇతర పంటలు పండించడం జరుగుతున్నదనే మాట వాస్తవమే. అయితే అవి దేశంలో వాడకమునకూ, అత్యవసరమైన హారకద్రవ్యార్థనకు అవశ్యకమైనవి.

వర్షాభావ పరిస్థితులు ఈ ఏడు తీవ్రమైనందున ఆహార సమస్య విషమించింది.

భారత్, పాకు యుద్ధ సమయంలో సాధన సంపత్తిని ఇతరత్రా ఉపయోగించినందున ఆహారధాన్యాల దిగుమతికి ఇబ్బందులు ఎటస్థీంచాయి.

దాదాపుగా ప్రపంచంలోని దేశాలన్నీ ఆహార దిగుమతిచేసుకొనుచున్నాయి. దానిలో తప్పేమీ లేదు. దేశ బలహీనతవల్లే అలా జరుగుతుంటే అది మంచిదికాదు. తక్షణమే దానిని నిరసివేయాలి. మనదేశం బలవత్తరంగా రూపొంది, గౌరవం పొందాలంటే మనం ఆహారధాన్యాల దిగుమతులను నిరసివేయవలసి ఉన్నది. అందుకై ప్రస్తుతానికి పరిపడి నంతగా దిగుమతిచేసుకొంటూ వీలైనంతగా దేశాన్ని స్వయంసమృద్ధం చేయటానికి యిల్లించారి.

కేరళలో ఆహారానికై ఆందోళన జరపటం విద్యుంసకృత్యం. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసినందువల్ల ప్రయోజనంలేదు. రాకపోకలకు అంతరాయం కలిగితే ఆహారధాన్యాల రవాణాకు అంతరాయం కలుగుతుంది.

## దేశపు ఆర్థిక పరిస్థితి పటిష్టంగా వున్నది

### కేంద్ర ఆహార మంత్రి ప్రకటన

కోయంబత్తూరు, ఫిబ్రవరి 19: విదేశాలనుండి భారత్‌కు లభిస్తున్న ఋణాలు దేశపు ఆర్థిక ప్రగతికి, పటిష్టతకు కొంత బద్దలు అని కేంద్ర ఆహార,వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు పేర్కొన్నారు.

దేశంలో ఆర్థిక పటిష్టత లేకపోవుగతి కుంటుపడినపుడు ఋణాలు యివ్వటానికి ఏ దేశమూ ముందుకు రాజాలదని కేంద్ర మంత్రి అన్నారు.

కోయంబత్తూరు కళాశాల ప్రాంతీయ ప్రణాళిక పదస్సులో నేటి మధ్యాహ్నం శ్రీ సుబ్రహ్మణ్యం కిక్కిరిసివున్న విద్యార్థి ప్రేక్షకులనుద్దేశించి ప్రసంగించారు.

భారతదేశం మూడు ప్రణాళికలను నిర్వహించింది. నాలుగవ ప్రణాళిక ప్రారంభం కానున్నది.

గత మూడు ప్రణాళికలలోనూ ఏవయినా పొరబాట్లు జరిగితే జరిగివుండవచ్చునని, ఆ పొరపాట్లు జరిగి వల్లన ప్రణాళికలో జరగకుండా చూచుకొనాలనీ కేంద్ర ఆహార మంత్రి అన్నారు. పొరపాట్లు జరిగినయంటే ప్రణాళికా విధానాన్ని విడనాడాలని అర్థం కాదు అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం తమను బాధ పెడుతున్నదనీ, దేశ భవిష్యత్తు వారిపైనే ఆధారపడివున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

—o:o—

## '66-'67 దిగుమతుల విధానం

### ఏప్రిల్ 1వ తేదీన ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: 1966—67 సంవత్సరానికి సంబంధించిన దిగుమతుల విధానం, హామూలు ప్రకారం ఏప్రిల్ 1 వ తేదీన ప్రకటింపబడుతుందని నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు.

ఎగుమతులు, దిగుమతుల పరిపాలన మండలి సమావేశం మార్చి 19, 20 వ తేదీలలో యిక్కడ జరుగుతుందని కూడా తెలుస్తున్నది.

ఫిబ్రవరి 26, 27 తేదీలలో ఈ సమావేశం జరగవలసి ఉంది.

దిగుమతుల విధాన ప్రకటన, ఎగుమతుల పెంపుదల పరిశీలనలకు, సమావేశం మార్చికి వాయిదా వేయటానికి ఎట్టి సంబంధం లేదని, వాణిజ్యమంత్రిత్వశాఖ ప్రతినిధి చెప్పారు.

## భారత్ ఆహార సంక్షోభం: ఇటలీలో విరాళాల సేకరణ

రోం, ఫిబ్రవరి 19

భారత దేశంలో ఏర్పడ్డ క్షామ పరిస్థితులకు సహాయ పడేందుకుగాను ఇటలీలో జోర్ వ్యాప్తంగా ఒక సహాయనిధి సేకరిస్తున్నారు. ఇంతవరకు ఈ నిధికి 12,00,000 స్టెర్లింగ్ పౌన్లదాకా వసూలు అయింది.

పత్రికా సంస్థలు, ఇతర సంస్థలు ముప్పగు వాటి ద్వారా విరాళాలు సేకరిస్తున్న ఇటలీ రేడియో టెలివిజన్ కార్పొరేషన్‌వారు తమకు ఇంతవరకు ఈ నిధికిగాను 1,881,409,783 లైర్ల్ దాకా సేకరించినట్లు ప్రకటించింది.

ఇదిగాక వాటికన్ వార్తా పత్రిక "అబ్జర్వేటర్‌రొమానో" ఇంతవరకు 205,633,039 లైర్ల్ దాకా సేకరించినట్లు ప్రకటించింది.

సమితి ప్రధాన కార్యదర్శి, పోపోల్, ఇటలీ అధ్యక్షుడు జి. సెప్పీ సరగాట్‌లు చేసిన విజ్ఞప్తులను పురస్కరించుకు ఇటాలియన్‌లు ఈ విరాళాలు యిస్తున్నారు.

ఇంత ముమ్మరంగా సహాయ నిధికి వసూళ్లు జరగటం వాటికన్ డాక్ ప్రదర్శనంలో ఇటాలియన్‌లు తిన్న దెబ్బ సహాయార్థం 1963 లో తప్ప— మున్నెన్నడూ జరగలేదు.

రెడ్ యూనియన్ సంస్థలన్నీ, పనివారు తమ పనికాలము ఒకగంట భత్యం నిధికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశాయి.

### భారత్‌కు ఫ్రాన్స్ పాలపొడి సహాయం

పారిస్, ఫిబ్రవరి 18 : భారతదేశానికి ఫ్రాన్స్ 5 వేల టన్నుల వెన్నతీసిన పాలపొడిని 100 టన్నుల క్రిమిసంహారక ద్రవ్యాలను భారత్‌కు పంపనున్నది.

వీటి విలువ 30 లక్షల డాలర్లు ఉంటుంది.

ఈ పాలపొడి మార్చి 29 జూన్ 30వ మధ్య భారత్‌కు అందుతాయి.



కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ నెల 16 వ న్యూఢిల్లీలో విదేశీ ఉపుత్య ప్రతినిధులతో ఆహార సరఫరా విషయమై చర్చలు జరుపుతున్న దృశ్యం.

## విద్యావ్యవస్థ మార్చకపోతే నిరుద్యోగం ప్రబలే ప్రమాదం

### ప్రణాళికా సంఘం సభ్యుడు వి. కె. ఆర్. వి. రావు హెచ్చరిక

లక్నో, ఫిబ్రవరి 19 :

ఉద్యోగ ప్రధానంగా ఉంటున్న ప్రస్తుత విద్యావిధానాన్ని మార్చకపోయినట్లయితే, రానున్న 10, 15 సంవత్సరాలలో విద్యావంతులకు ఉద్యోగావకాశాలు కల్పించజాలని భయం కరమైన పరిస్థితిని, దేశం ఎదుర్కొనవలసి వస్తుందని, ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ వి కె ఆర్ వి రావు నేడిక్కడ అన్నారు

ఉత్పాదకశక్తి ప్రాధాన్యంగా విద్యావ్యవస్థను పునర్వ్యవస్థీకరించవలసి ఉన్నదని, ఆయన చెప్పారు.

లక్నో విశ్వవిద్యాలయంలో 'పెట్టుబడిగా విద్యాభ్యాసం' అన్న అంశంపై ఏర్పాటు చేసిన పదస్సును ప్రారంభోత్సవంచేస్తూ, ఉత్పాదకశక్తి ప్రాధాన్యం అంటే ఉద్యోగావకాశాలను కలిగించటంగాని, ఉద్యోగాలలో అధిక వేతనాలు బేతాలు, లభించటం అనిగాని అర్థం కాదన్నారు. కొన్ని చారిత్రక కారణాలవల్ల ఉద్యోగాలకు, విద్యకు ముడిపెట్టటం జరిగిందనీ, ఇందువల్ల చొరవ, స్వశక్తిపై ఆధారపడి, ధైర్యంతో పనిచేసే శక్తి లోపించిందనీ, ఆయన చెప్పారు.

అంతేగాక, బ్రతుకుతెరువుకు ఉద్యోగమొకటే మార్గమన్న మనస్తత్వంకూడా విద్యావంతులలో ఏర్పడిందనీ, తన పూహాశక్తి, శ్రమ చేసే శక్తి, చొరవవల్లకూడా జీవనభృతి సంపాదించుకోవచ్చునన్న విషయం మరిచిపోవటం జరిగిందనీ ఆయన అన్నారు.

ఈ విధమైన వైఖరికి విద్యా పద్ధతి ప్రోద్బలంచెయ్యకపోయినప్పటికీ విద్యావిషయాలవల్ల ఇలా సంభవిస్తున్నదో లేక, బోధనా పద్ధతులు, శిక్షణలో శ్రామిక నైపుణికి అవకాశం లేకపోవటంవలన జరుగుతున్నదో నిపుణులు పరిశీలించి సమాధానాలు కనుగొనాలని ఆయన చెప్పారు.

విద్యను ఒక పెట్టుబడిగా పరిగణించాలనీ, అందువల్ల వర్తమాన ఆర్థిక వ్యవస్థలో విద్యకై చేసే ఖర్చు సమర్థనీయమేనని, శ్రీ రావు అన్నారు.

వర్తమాన ఆర్థిక వ్యవస్థలో మానవ వనరుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని శ్రీ రావు చెప్పారు. విద్యకై చేసే పెట్టుబడుల గరిష్ఠ ఫలితాలే, మానవ వనరులు, ఆర్థిక, సాంఘికాభివృద్ధికి పెంపుదలలో విద్యాప్రాధాన్యనిర్ణయిస్తాయన్నారు.

—o:o—

## పంజాబీసుబా: నందాతో పంజాబ్ నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : పంజాబ్‌కు చెందిన చాలామంది కాంగ్రెసు నాయకులు నేడు కేంద్ర హోంమంత్రి శ్రీ నందాను కల్సుకుని పంజాబీసుబా విషయంపై చర్చించారు.

ఈ నాయకులలో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్, హోంమంత్రి దర్బార్‌సింగ్‌లు ఉన్నారు.

## నెదర్లాండ్ నుంచి 35 టన్నుల పాలపొడి

### 'ఇండియన్ స్ప్రింగ్స్' నౌకలో బొంబాయికి రాక

బొంబాయి, ఫిబ్రవరి 19 : భారతదేశం బహుమతిగా నెదర్లాండ్ పంపిన 35 టన్నుల పాలపొడి ఈ వారం ప్రారంభంలో, 'ఇండియన్ స్ప్రింగ్స్' పేరుగల నౌకలో ఇక్కడకు చేరింది.

ఈ పాలపొడిని, వెంటనే కొరత ప్రాంతాలలో పంపిణీచేసే నిమిత్తం, బొంబాయిలోని నెదర్లాండ్ కాన్సుల్ జనరల్, ప్రాంతీయ ఆహార శాఖ డైరెక్టర్‌కు శనివారమునాడు అందజేస్తారు.

## నౌకనుంచి ధాన్యం దిగుమతి యంత్రాలు

### భారత్‌కు స్విట్జర్లాండ్ చేబహూకృతి

బెర్న్ (స్విట్జర్లాండ్) ఫిబ్రవరి 18 : భారతదేశానికి స్విట్జర్లాండ్ ప్రభుత్వం 20 గ్రెయిన్ ఎలివేటర్‌లను బహూకరించదలుచుకున్నది. ఇవి కన్ని లక్షల స్విస్ ఫ్రాంకుల విలువచేస్తాయి.

వీటిని నౌకా రేవులో ధాన్యం దిగుమతికి గాను ఏర్పాటుచేస్తారు. మార్చి—ఏప్రిల్‌లోగా స్విట్జర్లాండ్ ఈ పరికరాలను భారత్‌కు పంపుతుంది.

## సింగారం మానితే కొంగు బంగారం

లండన్, ఫిబ్రవరి 19 : లండన్ వేళ్లోని మహిళలు, తమ సింగారానికి చిన్నెలు దిద్దుకోవటం మానివేస్తే, కంపెనీ ఆదాయం 10 శాతం పెరుగుతుందని, ఒక బ్రిటిష్ కంపెనీ డైరెక్టర్ శ్రీ రోవే ప్రకటించాడు.

అందువల్ల నష్టపోతున్న సింగారం జోలికి పోవద్దని ఆయన తన ఉద్యోగస్థులకు సలహా యిస్తున్న ముప్పయిమంది లండన్ పనులకు హుకుం జారీ చేశాడు.

లండన్ వేళ్లో లిప్‌స్టిక్‌లు, దువ్వెనల జోలికి పోకపోవటం వారికే మంచిదని, అందువల్ల ఏటా 10 వేల పౌనుల ఆదాయం పెరిగి జీతాల పెంపుదల సాధ్యపడుతుందనీ ఆయన అన్నారు.

తన వాదాన్ని బలపర్చుకునేందుకు ఒక గణాంకశాస్త్రజ్ఞుడిచేత ఆయన లెక్కలు కట్టించాడు.

15 నుంచి 75 సంవత్సరాల వయస్సులోగా ప్రతి స్త్రీ, నాలుగు సంవత్సరాల, మూడు నెలల, ఇరవైరోజులు అద్దం ముందు గడుపుకుంటని ఆ శాస్త్రజ్ఞురాలి లెక్కలు తేటతెల్లం చేశాయి.

## పంచదార ధర పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : పంచదార ధర పెరుగుదలకు అడ్డుకట్ట వేయటానికి ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆదివారం ఒక ఆదేశం జారీచేసింది.

ఈ ఆదేశం ప్రకారం పంచదార ఫ్యాక్టరీలు, ఇతర అమ్మకందారులు ఈ నెల 28 వ తేదీ నుండి ఏప్రిల్ 1 వ తేదీ మధ్య తమ నిల్వలన్నింటిని ఒకేసారి అమ్మివేయవలసి ఉంటుంది.

## సాయుధ బలాల ఉపసంహారం

## భారత్ పాక్ ఒప్పందానికి సమితి వర్గాల హర్షం

సమితికార్యాలయం, ఫిబ్రవరి 17 : కాశ్మీర్‌లోవున్న సాయుధ బలాలను, పునర్నిర్మాణ సైనిక బలాలను, సాయుధ సిబ్బందిని, ఈ సంవత్సరం ఏప్రిల్ 1 లోగా 1949 స్థాయికి తగ్గించటానికి అంగీకరించిన, భారత్—పాకిస్థాన్ దేశాల మధ్య జరిగిన ఒప్పందాన్ని సమితి దేశాలవారు హర్షించాలని, సి. టి. ఐ. విలేకరి రాయబార్ తెలియజేస్తున్నారు.

ఈ ఒప్పందం మొన్న రాత్రిండిలో ప్రకటించబడింది.

అయితే లడాఖ్‌లో చైనాకంటి రక్షణకు భారత్ చేసుకున్న రక్షణ ఏర్పాట్లకు ఎలా అగ్గిపుల్ల దెబ్బతగిలేదీ లేదీ యిక్కడ ప్రముఖులపై వార్తలు స్పష్టం చేయలేదు.

1965 ఆగస్టు 5 నాటికి ఉభయదేశాలూ తమ సాయుధ సిబ్బందిని ఉపసంహరించుకోవాలని, భద్రతామండలి గత సెప్టెంబర్‌లో చేసిన తీర్మానంకన్నా, ఈ ఒప్పందం చాలకు దారితీసిందని యిక్కడ భావించటం జరుగుతున్నది.

బలాల ఉపసంహరణ తర్వాత, భద్రతా మండలిలో భారత్—పాకిస్థాన్ సమస్యల పరిశీలన జరిపేందుకుగల అవకాశాలనుగురించి మండలిలోని కొందరు సభ్యులతో పాకిస్థాన్ యిష్టాగోష్ఠిగా సూచిస్తున్నట్లు తెలియవస్తున్నది.

సాయుధసిబ్బంది ఉపసంహరణ పూర్తి అయిన వెంటనే, సంఘర్షణను మూలకారణమైన రాజకీయ సమస్యపరిష్కారానికి మార్గం పరిశీలించటం తీసుకోవటమే చర్యలు గురించి పరిశీలించేందుకు భద్రతామండలి తీర్మానంలో అంగీకరించటం జరిగింది.

పాకిస్థాన్ సూచనలు, 'పూహానాలు' బూటంలో పుట్టినవనీ, కొందరు సభ్యులు వాటిపట్ల అంతగా ఆసక్తి చూపలేదని ఉపుత్యవర్గాలు వారు చెబుతున్నారు.

మండలి చేయగలిగినదానికన్నా తాష్కెంట్ ప్రకటన ఎక్కువ చేయగలిగి పుట్టినుండు, పాకిస్థాన్ మండలి ఏమిచేయాలనుకుంటున్నదో స్పష్టంగా తెలియటం లేదని, ఈ ఉపుత్య వర్గాలవారు అంటున్నారు.

### వాజ్‌పాయ్ ఖండన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 : సాయుధ బలాల ఉపసంహరణకై భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య కుదిరిన ఒప్పందంవల్ల, లడాఖ్‌లో చైనాకంటి రక్షణకు చేసుకున్న ఏర్పాట్లు బలహీనపడవనీ, జమ్మూకాశ్మీర్ అంటూ ఉన్న కత్తి వ్రేలాడిపోతుందనీ, జనసంఘ నాయకుడు శ్రీ వాజపాయ్ మరు రాజ్యసభలో అన్నారు.

పార్లమెంటును చీకటిలోవుంచి, ప్రభుత్వం ఒక అంగీకారానికి వచ్చిందని ఆరోపిస్తూ, జనరల్ చౌధురి వారంలోజరిగిందటనే రాజ్యాంతి వెళ్లివచ్చుటకీ, ఢిల్లీలో జరుగబోయే అధికార ప్రకటన ఏదీ జరగలేదని శ్రీ వాజపాయ్ అన్నారు. ఒప్పందాన్ని గురించి పత్రికలద్వారా తెలుసుకోవాల్సి వస్తుందని, మరు అధికార ప్రకటన వెలువడేలోగానే ఆయన చెప్పారు.

—o:o—

## చైనావద్ద 300 రష్యన్ బాంబర్లు

### జపాన్ అంచనా

టోక్యో, ఫిబ్రవరి 19—అణ్వస్త్రాలను తీసుకొని పోగల 300 బ్యాక్‌ఫైర్—28 రకం మధ్య తరగతి రష్యన్ బాంబర్ విమానాలు చైనా వద్ద వున్నాయని జపాన్ ప్రభుత్వపు అంచనా.

జపాన్ పార్లమెంటులో విదేశాంగ మంత్రి శ్రీ సాతో ప్రసంగిస్తూ ఈ విషయం తెలియజేశారు. కొద్ది సంవత్సరాలలో చైనా మధ్య తరగతి అణుబాంబుదాడులను నిర్మించగలదని తాము భావిస్తున్నట్లు గూడ ఆయన పేర్కొన్నారు.

మరో ప్రశ్నకు జపాన్ రక్షణ సంస్థ ఆధికారి జవాబు చెబుతూ అణు చోదిత రాకెట్లను తీసుకుని పోయే సాధనాలు ఇంతవరకు చైనాకు లేవని తాము భావిస్తున్నట్లు తెలియజేశారు.

## రష్యాలో విమాన ప్రమాదం

### ఆరుగురు ప్రయాణీకుల మృతి

మాస్కో, ఫిబ్రవరి 19 : మాస్కోలోని షెరెమెట్యేవో విమానాశ్రయంవద్ద బుధవారంరాత్రి సోవియట్ విమానం టుపోలెవ్—114 కూలిపోయి ఆరుగురు ప్రయాణీకులు, విమానసిబ్బంది మరణించినట్టు సోవియట్ వార్తాసంస్థ టాస్ వెల్లడించింది. చనిపోయిన వారిలో విదేశీప్రయాణికు లెవరూ లేరని ఈ విమానప్రమాదం దర్యాప్తుకు ఉప ప్రధాని లియొనిడ్ స్మిర్నోవ్ నాయకత్వాన సంఘం ఏర్పాటు చేయబడిందని 'టాస్' తెలిపింది.

అంతకుముందు ఈ విమాన ప్రమాదంలో ఎనిమిదిమంది మరణించారన్న వార్త సరిఅయినది కాదని 'టాస్' తెలిపింది.

—:o:—

## ఐదేండ్లలో ఐదున్నర లక్షల శత్రుసైనికులపథ

### వీట్ కాంగ్ నాయకుని ప్రకటన

హోంకాంగ్, ఫిబ్రవరి 19 : గత ఐదేండ్లలో 5 లక్షల 50 వేలమంది అమెరికన్, సైగాన్ ప్రభుత్వ సైనికులను వధించామనీ, 70 వేల శత్రువులను స్వాధీనపరుచుకున్నామనీ, 2500 విమానాలను ధ్వంసంచేశామనీ, శత్రువులు నిర్మించిన 8 వేల నిర్బంధ శిబిరాలలో మూడువంతులు నిర్మూలించామనీ, దక్షిణ వియత్నాం జాతీయ విమోచనోద్యమసంఘటన అధ్యక్షుడు ప్రకటించారు.

జపాన్ వార్తాసంస్థ విలేకరితో గోప్యంగా ఆయన పై విషయాలు తెలిపారు.

—:o:—

## కలకత్తా సమీపంలో ప్రశాంత పరిస్థితి

కలకత్తా, ఫిబ్రవరి 19 : ఆహారధాన్యాల సేకరణకు సంబంధించి, ప్రదర్శనలు, కర్ఫ్యూలు చెలరేగిన 24 పరగణాలజిల్లాలోని పలు ప్రాంతాలలో నేడు పరిస్థితి సాధారణంగా ప్రశాంతంగానే వున్నదని అధికారులు కంగా తెలియవచ్చింది.

నిన్న బదూరియావద్ద జరిగిన పోలీసు కాల్పులలో గాయపడిన ఆయుధగారిలో ఒకరు గత అర్ధరాత్రి మరణించినట్లు కూడా తెలుస్తున్నది.

## కలకత్తా, బర్ద్వాన్‌లలో పాఠశాలల మూసివేత

కలకత్తా, ఫిబ్రవరి 19— కలకత్తా, బర్ద్వాన్, ప్రెసిడెన్సీ డివిజన్‌లలోని ప్రభుత్వ విద్యా సంస్థలను రేపు 21 వ తేదీనుండి నిరవధికంగా మూసివేస్తున్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ విషయమై ఒక ప్రకటన చేస్తూ ప్రయివేటు విద్యా సంస్థలను కూడా తిరిగి ఉత్తర్వులు జారీచేసేవరకు మూసివేయవలసిందిగా కోరడమైనదని తెలిపింది.

—:o:—

## యుగోస్లావియా ప్రధాని భారత్ పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : యుగోస్లావియా ప్రధానమంత్రి పీటర్‌స్టాంబోలిచ్ వచ్చే నెలలో అధికారపూర్వకంగా భారత పర్యటనార్థం వస్తారని ఇక్కడ ప్రకటింపబడ్డది.

శ్రీమతి ఇందిరాగాంధి ఆహ్వానాన్ని పురస్కరించుకుని ఆయన ఈ భారతసందర్శనయాత్ర చేస్తున్నారు. శ్రీ పీటర్‌స్టాంబోలిచ్, మార్చి 10, 17 తేదీల మధ్యలో న్యూఢిల్లీకి వస్తారు.

## సైనిక సప్లయిల పట్ల బ్రిటన్ వైఖరిలో మార్పు

### తాష్కెంట్ ప్రకటన దృష్ట్యా సాధ్యం కావచ్చునని కొత్త రఘురామయ్య ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 :

తాష్కెంట్ ప్రకటన, దాని తర్వాత జరుగుతున్న సంఘటనల దృష్ట్యా, భారత్‌కు సైనిక పరికరాల సరఫరాపట్ల బ్రిటన్ వైఖరిలో మార్పు రావచ్చునని ఆశిస్తున్నామని, కేంద్ర సప్లయి శాఖామంత్రి శ్రీ రఘురామయ్య నేడు రాజ్యసభలో చెప్పారు.

భారత్‌కు సైనిక పరికరాల సరఫరాను బ్రిటన్ నిలిపివేయటంపై ఎక్కువమంది సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు జవాబిస్తూ, భద్రతామండలి తీర్మానంలోని మొదటిభాగాన్ని అమలుచేస్తేంతవరకూ సరఫరాలను తగిన ప్రారంభించమని బ్రిటన్ తెల్పినదని ఆయన అన్నారు.

78 లక్షల పౌండ్లమేరకు, లైసెన్సుల పంపారును బ్రిటన్ ప్రభుత్వమే పరిశీలిస్తు చేయగా, 62 లక్షల పౌండ్లమేరకు లైసెన్సులు పంపారు కాలేదనీ, యిందులో ఎక్కువభాగం యుద్ధవిమానాల విడిభాగాలకు సంబంధించినవనీ, అందువల్ల బ్రిటన్‌నుంచి సరఫరాల పరిస్థితి అదేమీ సంతృప్తికరంగా లేదని గత డిసెంబర్‌లో హైదరాబాద్‌లో చెప్పామనీ, శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు జవాబుగా మంత్రి చెప్పారు.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ, బ్రిటిష్ ప్రభుత్వానికి, భారత్‌లోని బ్రిటన్ ప్రతినిధులకు భారత్ అభిప్రాయాలు తెలియజేయటం జరిగిందని శ్రీ రఘురామయ్య అన్నారు. ప్రభుత్వ విధానాలను సంబంధించిన కొన్ని నిర్ణయాల కారణంగా తామిప్పుడు ఏ సహాయమూ చేయలేనిస్థితిలో వున్నామనీ, భారత్, పాకిస్థాన్ దేశాలకు సైనిక సరఫరాలపై నిషేధం విధించిన అమెరికాను యిరకాటంలో పెట్టటం తమకు యిష్టంలేదనీ వారు చెప్పారన్నారు.

## రు.2086 కోట్లతో 1966-67 ప్రణాళిక

### వచ్చేవారం పార్లమెంటుకు సమర్పణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18 : వచ్చే వారంపార్లమెంటుకు సమర్పించనున్న 1966—67 సంవత్సరం వార్షిక ప్రణాళికలో వ్యవసాయానికి, ఇతరరంగాలలో లోగడ మిగిలిపోయిన పథకాలకు అధికప్రాధాన్యమిస్తూ 2086 కోట్ల రూపాయల పెట్టుబడి కేటాయించగలరని భావించబడుతున్నది.

ఈ మొత్తంలో కేంద్రరంగంలో 109.5 కోట్లు, రాష్ట్రరంగంలో 931 కోట్ల రూపాయలు, కేంద్రపాలిత ప్రాంతాలకు 60 కోట్ల రూపాయలుగా కేటాయిస్తారు.

మొత్తంమీద పెట్టుబడి ఈ ఏడాది కంటే తగ్గినా, వ్యవసాయానికిమాత్రం 336 కోట్ల రూపాయలమేరకు కేటాయిస్తారు.

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకు 469 కోట్లు, పరిశ్రమలు, గనులకు 529 కోట్లు, రవాణా, కమ్యూనికేషన్లకు 434 కోట్లు, సాంఘికసర్వీసులకు 298 కోట్లు, ఇతరరంగాలకు 20 కోట్ల కేటాయింపడం జరుగుతుంది.

కేంద్రంనుంచి రాష్ట్రాలకు 505 కోట్ల రూపాయల సహాయం లభిస్తుంది. కాగా 1966—67 ప్రణాళికకు పెట్టుబడికై అదనంగా 120 కోట్ల రూపాయల మొత్తం సమకూరించాలని రాష్ట్రాలను ప్రణాళికా సంఘం కోరింది.

ప్రణాళికాసంఘం చర్చల అనంతరం 102 కోట్ల రూపాయలమేరకు పనుల సేకరణకు రాష్ట్రాలు అంగీకరించినవి.

తిరువనంతపురం, ఫిబ్రవరి 19: కేరళ సమరసమితి పిలుపుమేరకు 1—6 మందిని నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కచేరీల ముందు పికెటింగు జరిపినందుకు పోలీసులు అరెస్టు చేశారు.

## పెళ్లికి సైతం స్వేచ్ఛలేని దక్షిణాఫ్రికా

జోహన్స్‌బర్గ్, ఫిబ్రవరి 19 : జోహన్స్‌బర్గ్‌లోని భారతీయ వర్తకుడు, తన కుమారుడు ప్రేమించిన భారతీయ యువతి దక్షిణాఫ్రికాను రావటానికి అనుమతించవలసిందిగా ప్రధాని వెర్వోర్డుకు విజ్ఞప్తి చేశారు.

ఆ యువతి ఇక్కడకు రావటానికి అనుమతికై ఆయన బహిరంగ్గా ప్రయత్నిస్తూనే ఉన్నారు. రాష్ట్రగవర్నర్‌ను, దేశీయాంగశాఖను అయన అభ్యర్థించి విఫలుడై చివరకు ప్రధాని వెర్వోర్డుకే లేఖ వ్రాశారు.

అనుమతి లభించనిపక్షంతో తాను, తన పుత్రుడు మామూలరాలుగా నివసిస్తున్న ఈ దేశంనుంచి వెళ్లవలసి వస్తుందని శ్రీ నానాభాయ్ దేశాయ్ ప్రకటించారు.

శ్రీ దేశాయ్ బ్రాహ్మణుడు. ఆయన విధవరుడు. ఆయన పుత్రుడు శారద కుమార్ బొంబాయిలో విశ్వవిద్యాలయంలో చదువుకొనేరోజుల్లో ఒక బ్రాహ్మణ యువతిని కలుసుకొన్నాడు. వారు పరస్పరం ప్రేమించుకున్నారు.

తన పుత్రుడు బ్రాహ్మణ యువతినే పెళ్ళాడాలని పట్టుపట్టాడనీ, దక్షిణాఫ్రికాలోని నాలుగు బ్రాహ్మణ కుటుంబాలలో తగిన వధువు దొరకలేదనీ, శ్రీ దేశాయ్ వివరించారు.

వెర్వోర్డుకు చేసిన విజ్ఞప్తి కూడా ఫలించకపోతే, తన కుమారుని వివాహానికి స్వేచ్ఛనిచ్చే మరేదేశానికైనా తాను వెళ్ళిపోతానుగానీ, ఇక్కడి వ్యాపారాన్ని ఎత్తివేసుకోవలసి వస్తుందనీ ఆయన అన్నారు.


పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5.50. (1) కొత్తక్రొత్త శాస్త్రం (2) మజాగ్రాఫ్ (3) మంచి పద్యములు (4) 84 అజమిలు. (5) మాయ్ ప

# బాలల చిత్రరచన పోటీలు

## మాంటిస్సోరి విద్యార్థులకు ఎక్కువ బహుమతులు

విజయవాడ, ఫిబ్రవరి 19—ఇటీవల ఇక్కడ ఏర్పాటు చేసిన పిల్లల చిత్రకళా రచన పోటీలలో పిల్లలమాంటిస్సోరీస్కూళ్లకు విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు చాలా బహుమతులను సాధించారు. ఆంధ్ర అవార్డు లిమిటెడ్ వారు నిర్వహించిన ఈ పోటీలో 800 మందికి పైగా బాలబాలికలు పాల్గొన్నారని, అర్హులైనవారు బాలబాలికలు పాఠశాల పద్ధతి భావాన్నిగాని అంశాన్నిగాని చిత్రీకరించటం ద్వారా ఈ పోటీలలో పాల్గొన్నారని, అందులో సుమారు 200 చిత్రములు ప్రదర్శనార్థమని నిర్ణయించబడి అందులో 24 ఉత్తమ చిత్రాలు ఈ రోజు సాయంత్రం పిల్లల మాంటిస్సోరి పాఠశాల ఆవరణలో బహుమతి పిల్లల చిత్రకళా ప్రదర్శనలో లోయికి క్షదే అధ్యక్షులు శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు బహుమతులు, డెండి క్యులు, యాత్రా పత్రములు ప్రదానం చేశారు.

ఈ సభకు విజయవాడ లేడీస్ క్లబ్ డైరెక్టరు శ్రీ ప్రతాప్ కృష్ణ అధ్యక్షత వహించారు. అతిథులు ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. వి. పి. పాటి స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. మూర్తి, నివేదిక సమర్పించి బహుమతులు పొందటానికి నిర్ణయించిన వారి పేర్లు ప్రకటించారు.

ఈ పోటీలు రెండు తరగతుల వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడినవి. 10—16 సంవత్సరాల మధ్య వయసు వున్న పిల్లలు పాల్గొనే పోటీ ఒకటి. 5—9 సంవత్సరాల మధ్య వయసు వున్న పిల్లలు పాల్గొనే పోటీ మరొకటి. 10—15 సంవత్సరముల పిల్లల పోటీలో శ్రీ కె. శ్యామసుందర్ (సి. వి. ఆర్. జి. ఎం. హెచ్. స్కూలు)కు ప్రథమ బహుమతి కుమారి కె. దేవి సరోజిని (పిల్లల మాంటిస్సోరి)కి రెండవ బహుమతి, శ్రీ ఎం. మురళికృష్ణ (పిల్లలమాంటిస్సోరి)కి మూడవ బహుమతి.

ప్రోత్సాహం చేయటానికి మొదటి శ్రేణిలో ముగ్గురికి, ద్వితీయశ్రేణిలో ముగ్గురికి, బహుమతులు ఇవ్వబడ్డాయి. వీరు :— వై. సుబ్రహ్మణ్యేశ్వరరావు (పిల్లలమాంటిస్సోరి), పి. బసవయ్య (పిల్లల మాంటిస్సోరి), బి. ఆనీ కుమారి (కైల్వేస్ మిడిల్ స్కూలు), 2వ శ్రేణిలో ఎ. ఆంజనేయ శాస్త్రి, డి. బసవరాజు, ఆర్. రాజారెడ్డి, కె. మురళి మోహన్, కుమారి కె. కనకదుర్గి భవాని, ఎం. పున్నారావు వీరందరు పిల్లల మాంటిస్సోరి బాలబాలికలే.

అలాగే రెండవ గ్రూపులో పి. రామ మోహనరావు, ఐ. కె. కిషోర్, శ్రీ టి. శేషయ్య, వరుసక్రమంలో బహుమతులు పొందారు. ప్రోత్సాహించేందుకు యిచ్చిన బహుమతులు మొదటి శ్రేణికి ఎం. నరసింహరాజు, యు. బలరాం, పి. ఎస్. నారాయణమూర్తి వున్నారు. ఇందులో మొదటి ఇద్దరుపిల్లలు మాంటిస్సోరి విద్యాలయానికి చెందినవారు. మూడవవారు అరండల్ పత్రం స్కూలు విద్యార్థి, ద్వితీయ శ్రేణిలో జనమంచివాజి (పిల్లలమాంటిస్సోరి), ఎం. అమరుల్లా (కైల్వే మిడిల్ స్కూలు,) కె. జి. శర్మ (పిల్లలమాంటిస్సోరి,) పుట్టి పెద్దిశీలత (పిల్లల మాంటిస్సోరి), కుమారి వై. వెంకట రేవతి ప్రియదర్శిని (బాలభారతి), కె. నరసింహారావు (పిల్లలమాంటిస్సోరి) వున్నారు.

శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు ఈ పిల్లల చిత్ర కళా ప్రదర్శనానికి ప్రారంభం చేశారు. సభాధ్యక్షులు శ్రీ ప్రతాప్ కృష్ణన్, వక్తలు శ్రీ ఆవంచర్ల గోపాలరావు తమ ప్రసంగంలో పిల్లలు తమ సంపూర్ణ హృదయాన్ని భావాన్ని తమ చిత్ర రచనల ద్వారా వ్యక్తీకరిస్తారని, ఎంతో సాహసంతో రచనలు చేస్తారని ఆ రచనలనుబట్టే ఆ కళావేత్త గుణగణాలు ఎటువంటివో ప్రతిభా సమర్థులు కూడ ఎటువంటివో, సంభంగా తెలియగలదని పెద్దలైన వారు ఆ చిత్రాలు రచించిన బాలబాలికల మనస్సును, హృదయాన్ని అవగాహనచేసుకుని వారిని సరిదిద్ది మంచి దస్తూరిలో వేయగలరని ప్రకటించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులతో యిరాను 14 వ తేదీ న్యూఢిల్లీలో చర్చిస్తున్న దృశ్యం.

# ఆధునిక పద్ధతులే వ్యవసాయ ఉత్పత్తి పెంపుదలకు మార్గం

## కోయంబత్తూరుసదస్సులో శ్రీసుబ్రహ్మణ్యంవివరణ

కోయంబత్తూరు, ఫిబ్రవరి 19: వ్యవసాయంలో అధునాతనమైన శాస్త్రీయ పద్ధతులను అనుసరించటం అనేది ఒక్కటే దేశంలో వ్యవసాయోత్పత్తి పెరుగుదలకు మార్గమని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

వ్యవసాయ పరిశోధన శాలలో ఏర్పాటైన చర్చా గోష్ఠిని ప్రారంభిస్తూ, వ్యవసాయోత్పత్తిని గరిష్ఠ పరిమితి మేరకు పెంపొందించటానికి మన దేశంలోని రైతులు పురోగామి దేశాల వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని అన్నారు. మేలిరకపు విత్తనాలను, ఆధునిక పరికరాలను, ఇరోధికంగా ఎరువులను, పశ్య రక్షణ పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు.

మద్రాసు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కక్కన్ అధ్యక్షత వహించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:—

దేశంలోని 33 కోట్ల ఎకరాల భూమి సాగుబడి క్రింద ఉన్నది. అందులో ఏడు నూర కోట్ల ఎకరాం మేరకు నీటి సౌకర్యముంటున్నది.

రానున్న ఐదేళ్లలో మరి మూడునూర కోట్ల ఎకరాల భూమికి నీటి సదుపాయం కల్గించాలని సంకల్పించటం జరిగింది.

దేశంలో సాగు లాయకైన భూమి పరిమితం కనుక ఫలసాయం పెంచటానికీ, రెండు, మూడు పంటలు పండించటానికి యత్నించాలి.

ఆహార సమస్యను తక్షణావసరమనే దృష్టితో పరిష్కరించటానికి కృషి చేయాలి. ఈ సమస్యను పరిష్కరించటమనేది కేవలం ప్రభుత్వం, మంత్రులవల్లనే అయే పనికాదు. ఆహార సమస్య ఎంత తీవ్రమైనదో ప్రతి ఒక్కరూ గుర్తించాలి ప్రభుత్వంతో జోడ ఆచరించాలి. మంత్రుల నుంచి గుమాస్తాల వరకు ప్రభుత్వ యంత్రాంగంలోని వారందరి దృక్పథం మారు చెందాలి. ఈ సమస్యపై జరిగే కృషిలో ఆలస్యాన్ని నివారించాలి.

ప్రతి స్థాయిలోను ఎంతో దుబారా జరుగుతున్నది. దానిని నివారించాలి.

ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంపులో పాటే, నీటిపారుదల, కొత్త పెంపకం, పశ్యవ పరిశ్రమ వంటి వాటిని కూడా పెంపొందించాలి.

సర్వత్రా సహకారభావంతో కృషి జరిగితే ఆహార సమస్య పరిష్కారం కాగలదు.

పదేళ్ల ఐదేళ్లలో దేశం స్వయం సమృద్ధం కాగలదు.

మద్రాసు రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీని నిర్మించవలసిందిగా, కేంద్రానికి శ్రీ కక్కన్ విజ్ఞప్తి చేశారు.

ప్రముఖ పరిశ్రమలను లాభనష్టాల పద్ధతులను పూర్తుగా పోలేసినట్లుగా పంట పద్ధతులను పూర్తుగా పోలేసిందిగా గృహిణులకు శ్రీ సుబ్రహ్మణ్యం సలహాఇచ్చారు.

రాయలసీమలో మోటర్ పంపులతో సగం ఉడుకగానే దింపివేయాలనీ, ఆ విధంగా వాటిలోని పోషక పదార్థాలు దెబ్బతినకుండా చేయవచ్చునని ఆయన అన్నారు.

మరో సభలో ప్రసంగిస్తూ విదేశాల నుంచి అభివృద్ధి బుణాలనే దేశ ఆర్థిక పురోగతికి, సుస్థిరతకు విరుద్ధమని ఆయన అన్నారు.

మద్రాసు, రాష్ట్రంలో రేషనింగ్ అమలులో కోయంబత్తూరు, మద్రాసు ప్రాంతాలలో లోపాలు వచ్చి బియ్యం రేషన్ 7 అవున్సుల కన్నా తగ్గించటం జరగబోదని శ్రీసుబ్రహ్మణ్యం పత్రికా ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

——:o:——

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: ఇటీవల హెచ్చించిన కరువుభత్యం సరిపోదని నిరసన తెలియజేస్తూ నేడు 5 వేల మందికి పైగా కేంద్ర ప్రభుత్వోద్యోగులు ప్రధాని నివాసభవనం ముందు ప్రదర్శనలు జరిపారు.

# పోలీసు ఉద్యోగి పై హక్కుల తీర్మానం

## సభాపతి తీర్పు వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20: ఇటీవల చిలకలగూడ అనుపత్రి ఆవరణలో అతివాద కమ్యూనిస్టు డిప్యూటీ శ్రీ ఎన్. ఆర్. దాట్ల, తాము పరస్పరం అభినందనం చేసికొంటుండగా ఒక పోలీస్ సబ్ఇన్‌స్పెక్టరు తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బి. ధర్మభిక్షం నిన్న శాసనసభలో తెలిపారు.

ఈ విషయంలో సభ్యుడు అందజేసిన హక్కుల తీర్మానంపై సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తీర్పును వాయిదా వేశారు.

శ్రీ ధర్మభిక్షం యిలా అన్నారు: "శ్రీ దాట్లను, మరికొంతమందిని అనుపత్రికి తీసుకు వెడుతున్న సమయంలో అనుపత్రి ఆవరణలోంచి నేను వెడుతూండడం సంభవించింది. నన్ను చూసి శ్రీ దాట్ల అభినందనం చేశారు. నేను తిరిగి అభినందనం చేశాను. ఒక పోలీసు ఉద్యోగి "ఏ బద్మాష్ కౌన్ హై" అని నన్ను దూషించి, గెంటివేయడానికి కూడా ప్రయత్నించాడు. మరో పోలీసు ఉద్యోగి నన్ను గుర్తించి, నేను శాసనసభ్యుడనని చెప్పినప్పటికీ నన్ను ఆ పోలీసు ఉద్యోగి దూషించారు."

ఈ సంఘటనపై జరిగిన దర్యాప్తుకు సంబంధించి హోంమంత్రి మీర్‌అహ్మద్ ఆలీఖాన్ ప్రకటన చేస్తూ, శ్రీ దాట్లతో మాట్లాడాలని శ్రీ ధర్మభిక్షం ప్రయత్నించారనీ, ఆ సమయంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ జోక్యం చేసికొని ఆయనను బయటికి వెళ్లిపొమ్మన్నాడని, సభ్యుడు యిందుకు లక్షేపణ తెలిపాడనీ అన్నారు.

ఈ విషయంలో హక్కుల ఉల్లంఘన అనేది ఏదీ లేదనీ, సభ్యుని పట్ల అగౌరవంగా వ్యవహరించడం జరగలేదనీ, సభ్యుని వెళ్ళిపొమ్మని కోరడం జరిగిందనీ ముఖ్యమంత్రి అన్నారు.

తెన్నేటి: వెళ్లి పొమ్మనడంలో ఉపయోగించిన భాష ఏమిటీ?

సభాపతి: పోలీసు భాష.

# క్షామ నివారణకు వివిధదేశాలసహాయం

## రు కోటకుపైగా ఆస్ట్రేలియా విరాళం: ఇటలీ, హాలండ్‌లలో నిధి సేకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ఆస్ట్రేలియా తాత్కాలిక హైకమిషనర్ శ్రీ డి జి సిటర్ నిన్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలిసికొని, భారతదేశానికి అత్యవసర ఆహార సహాయంగా రు 4 25 కోట్లు విరాళంగా యివ్వాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలియజేశారు.

భారతదేశ ఆహార అవసరాలను తీర్చడంలో అంతర్జాతీయ కృషిలో భాగంగా ఆస్ట్రేలియా యీ విరాళం యిచ్చినట్లు ఆయన చెప్పారు.

### రు 2 కోట్లకు పైగా డచ్ సహాయం

హేగ్:— భారతదేశ ఆహార క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు డచ్ ప్రజలు 181 లక్షల గిల్డర్స్ (2.41 కోట్లు) విరాళాలు యిచ్చారు.

ఈ విరాళాల కోసం హాలండ్ రేడియో టెలివిజన్‌లు రెండు గంటల పాటు ప్రచారం చేశాయి.

### వాటికన్ తోడ్పాటు

ఆహార ధాన్యాల సంక్షామ నిమిత్తం భారతదేశానికి పంపేందుకు పోప్‌పాల్ అదేశాలపై ఆస్ట్రేలియా, ఫ్రాన్సు, ఇటలీ సంస్థల నుండి 24 లారీలను వాటికన్ దేశం కొంది.

భారతదేశానికి ఆయిలాండ్‌లో యివబడిన పెద్ద ఎత్తున పిల్యం, కాయధాన్యాలను కొన్నారు.

ఇటలీ సంస్థ నుండి కొన్న లారీలను భారతదేశానికి పంపే ముందు యీ నెల 27వ తేదీన సంబంధిత్ స్క్వేర్‌లో జరిగే ప్రత్యేక సభలో ఆశీర్వదిస్తారు.

భారతదేశానికి ఆహార సహాయం ఏర్పాటు చేసే సభలకు గురించి చర్చించేందుకు లండన్‌లోని దాతృత్వ సంస్థ అధ్యక్షుడు శ్రీ టెంపుల్‌టన్‌ను పోప్ మొన్న కలిసికొన్నారు.

### ఇటలీ సహాయం

భారతదేశానికి సహాయం చేసేందుకు ఇటలీ ప్రజలు 324 కోట్ల లైర్ (రు. 2.49 కోట్లు)ను విరాళాలుగా యిచ్చారు. ఇటలీ ప్రభుత్వ రాయ్ ఇటాలియన్ రేడియో విజ్ఞప్తిపై యీ విరాళాలు పోగయ్యాయి. "అబ్జర్వేటర్ రోమనో" అనే వాటికన్ పత్రిక పత్రికా విజ్ఞప్తి ఫలితంగా ఇంత వరకు నూరుకోట్ల లైర్ (సుమారు రు. 77 లక్షలు) వసూలయింది. ఇతర పత్రికలు కూడా వేరువేరుగా నిధులను సేకరిస్తున్నాయి.

# న్యాయ కార్యనిర్వాహక వ్యవస్థల వేర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: న్యాయ వ్యవస్థ నుంచి కార్యనిర్వాహక వ్యవస్థను వేరుచేసే ప్రతిపాదనను అమలు జరపనందుకు ఏ రాష్ట్రంలోనూ వ్యవహరించలేదని చేయగలనుంత్రి శ్రీ నందా నేడు లోకసభలో చెప్పారు. ఈ ప్రతిపాదన్ను అమలు కొన్ని రాష్ట్రాలలో తీసుకోగలిగి, కొన్ని రాష్ట్రాలలో మందకొడిగాను జరుగుతున్నదని, దేశమంతటా త్వరగా అమలుజరగాలని తాను అభిప్రాయపడుతున్నానని ఆయన అన్నారు.

# స్వేచ్ఛా వాణిజ్యం సామ్యవాద వ్యతిరేకమైనది కాదు

## స్వలాభాపేక్ష నిర్మూలనమే ముఖ్యమని యుగోస్లావియా రాయబారి వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 19.

వ్యవసాయ క్షేత్రాలలోను, పరిశ్రమలలోను ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకోవటం కన్నా, స్వలాభాపేక్షను తొలగించి, అదాయాలను పెంపొందించ జేయటమే సామ్యవాద ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమని, భారత్‌లో యుగోస్లావియా రాయబారి డాక్టర్ రడివోజ్ యువలిక్ నిన్న యిక్కడ అన్నారు.

యుగోస్లావియాలోని వ్యవసాయిక, పారిశ్రామికరంగాలలో స్వేచ్ఛా వాణిజ్యం ఉన్నదని, ఉత్పత్తి పరిస్థితులను మెరుగుపర్చటానికి పోటీ ఉండటం సామ్యవాద సిద్ధాంతానికి వ్యతిరేకమని తాము భావించటంలేదని ఆయనచెప్పారు.

దేశంలోని భూమిమీద మొత్తం జాతి కంతటికీ యాజమాన్యం ఉన్నదన్న సూత్రం ప్రాతిపదికగా తమ దేశంలో సహకార వ్యవసాయం జరుగుతున్నదని, డాక్టర్ యువలిక అన్నారు. యుగోస్లావియాలో 85 శాతం వ్యవసాయం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నప్పటికీ, కార్మికుల సహకార సంఘాలద్వారా వ్యవసాయం జరిగే 15 శాతం భూమి నుంచి మొత్తము వ్యవసాయోత్పత్తిలో 50 శాతం లభిస్తున్నదని ఆయన చెప్పారు. ఆధునిక పద్ధతులలో, సాంద్ర వ్యవసాయం జరిపించటంవలన, ఉత్పత్తి సౌకర్యాలను సహకార పద్ధతిపై అభివృద్ధిచేయటంవలన, ఉత్పాదక శక్తి పెరిగి ఇది సాధ్యంకలిగిందన్నారు.

"మాకు సామ్యవాద క్షేత్రాలున్నవిగాని, ప్రభుత్వ క్షేత్రాలు కావు" అన్నారాయన.

పారిశ్రామికరంగంలో, పెట్టుబడులను పెంచటంకాక, ఉత్పత్తి ప్రమాణాల పెంపుదల, కార్మికుల ఉత్పాదక శక్తి, వస్తువుల ఎగుమతి తమ దేశం ఎదుర్కొంటున్న సమస్యలని ఆయన చెప్పారు.

భారత్‌లోవలెనే యుగోస్లావియాలోకూడా పరిశ్రమలకు లైసెన్సు లిచ్చే పద్ధతి అమలు ఉన్నదని కొన్ని రంగాలలో పెట్టుబడులు, ఉద్యోగావకాశాలుతగ్గే ప్రమాదం ఉన్నప్పటికీ ఈ లైసెన్సింగ్ పద్ధతిని తీసివేయాలన్న దృష్టిలో ప్రస్తుతం చర్చలు సాగుతున్నదని డాక్టర్ యువలికు అన్నారు.

రక్షణ, సాధారణ పరిపాలనకు సంబంధించిన ద్రవ్య అవసరాలకే యుగోస్లావియాలోని ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ పరిమితమనీ, మిగతా ఆర్థిక కార్యకలాపాన్నీ వికేంద్రీకరించబడిన వనీ ఆయన చెప్పారు. కనుక ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ అంటూ దాదాపు ఏ లేకుండేటన్నని, పన్నులు తగ్గింపబడుతున్నవనీ ఆయనచెప్పారు.

పౌరులు కలవారికి పైన, ఇతర మార్గాల ద్వారా ఆదాయాలుకాక వారిపైన తప్పు ఆదాయపు పన్ను విధింపు చేయబడనీ, పరిశ్రమల మొత్తం ఆదాయంపై 30 శాతం పన్ను విధింపువల్లవచ్చే ఆదాయమే ప్రధానమైనదని ఆయన అన్నారు. భారత్‌లోని కంపెనీలపై 65, 70 శాతం పన్ను విధింపుతో దీనిని పోల్చవచ్చునా? అని విలేకరులు ప్రశ్నించగా పన్నుల ప్రతిపదికను ఖచ్చితంగా పోల్చటానికి వీలులేదన్నారు.

——:o:——

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : మధ్యతరగతి నీటిపారుదల ప్రాజెక్టుల పరిశీలనలోను, మంజూరులోను జాప్యం జరుగుతున్న విషయాన్ని నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు ప్రస్తావించారు.

నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ సహాయ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు సమాధానమిస్తూ, రెండుకోట్ల రూపాయలలోపు సత్వరలను రెండు నెలలలోగా పరిశీలించి మంజూరు చేయడం జరిగిందన్నారు.

# తాష్కెంట్ ప్రకటనపై మతపక్షాల దుష్ప్రచారం

## శ్రీ స్వరణ్‌సింగ్ విమర్శ

జలంధర్, ఫిబ్రవరి 20: భారత, పాకిస్తాన్‌లు రెండింటికి అత్యంత శ్రేయస్కరమైన తాష్కెంట్ ప్రకటనకు వ్యతిరేకంగా దేశంలోని మత పక్షాలు నిరాధారమైన వాదనలతో దుష్ప్రచారం సాగిస్తున్నాయని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న ఇక్కడ అన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మతపక్షాలు ప్రజలను పెడదారిపట్టిస్తున్నాయనీ వాటికి నిర్దిష్టమైన ఆర్థిక కార్యక్రమాలే లేవనీ ఆయన అన్నారు.

తాష్కెంట్ ప్రకటనపై సంతకం చేసినప్పటికీ, కాశ్మీర్ సమస్యపై భారత్ వైఖరిలో ఎట్టి మార్పు లేదనీ, ఆ విషయం కమ్యూనిస్టు, స్వతంత్రపార్టీలు గుర్తించాయనీ, ఆయన పేర్కొన్నారు. అయితే జనసంఘం, అకాలీదళంవంటి మతపక్షాలు ఆ ప్రకటనను వ్యతిరేకిస్తున్నాయనీ ఆయన అన్నారు.

పాకిస్తాన్ అతిక్రమణదారులు, దేశంలోని విద్రోహులను గురించి ఆందోళన చెందటం కంటే సమైక్యత, ఆర్థికాభివృద్ధుల సాధనకు కృషి చేయవలసిందిగా కార్యకర్తలు ఆయన ఉద్బోధించారు.

——:o:——

# విద్యుత్ కోతవల్ల యిబ్బందులు

## బెంగళూరులో మండలి అధ్యక్షునికి విజ్ఞప్తి

బెంగళూరు, ఫిబ్రవరి 19: స్థానిక సినిమా హాళ్లు అధిపతులు, మిల్లు యజమానులు అతిథిగృహాలు ఇక్కడి రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావును కలుసుకొని, గృహ అవసరాలకు ఇతరత్రా విద్యుచ్ఛక్తి వినియోగించేవారికి విద్యుత్ కోతా నిర్ణయించే సందర్భంలో ఒక ఏడాది సరాసరి వినియోగాన్ని లెక్కలోకి తీసుకోవాలని కోరారు. 30 శాతం విద్యుత్ కోత ఉత్తర్వును ఈ నెల 1వ తేదీనుంచి అమలు చేయాలని లక్ష్యపెట్టారు. వినియోగదారులకు ఖాళీ సీటు గల నెలాఖరున మాత్రమే వచ్చి సంబంధిత ఆ ఉత్తర్వును ఫిబ్రవరి 1 వ తేదీ నుంచి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయం తగువిధంగా పరిశీలించగలమని విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు వాగ్దానం చేశారు.

విద్యుచ్ఛక్తిశాఖ డివిజనల్ ఇంజనీర్ (బెంగళూరు) శ్రీ టి. వెంకటేశ్వరరావు కూడా ఈ సందర్భంలో హాజరయ్యారు. (స్వ. వి.)

——:o:——

# తాడేపల్లిగూడెం విద్యాభవన్ ప్రథమ వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 19 : స్థానిక విద్యాభవన్ సమూహ్య అధ్యక్షుడు నిర్వహించబడుతున్న విద్యాభవన్ ప్రథమ వార్షికోత్సవం ఈ నెల 11వ తేదీన జరిగింది. శ్రీ నిలి రామారావు జాతీయ పతాకం ఆవిష్కరించారు. సమూహ్య పతాకను ప్రిన్సిపాల్ శ్రీ ప్రభాకర్ ఆవిష్కరించారు. శ్రీ పేమారి గోపాల కృష్ణమూర్తి అధ్యక్షతన విద్యా సమావేశం జరిగింది. విద్యాభవన్ కార్యక్రమాలను శ్రీ అల్లం మాణిక్యంరావు వివరించారు. శ్రీ జయానంద్ ప్రభృతులు ప్రసంగించారు.

డాక్టర్ వి.వి. లినంగ్టన్ అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ మెండు నల సింహారావు, వెలగల భాస్కరరెడ్డి, ఎం. అప్పిరాజునారలు ప్రసంగించారు. వివిధ పోటీలలో గెలుపొందినవారికి శ్రీ వెలగల భాస్కరరెడ్డి యోగ్యతాపత్రములు, బహుమతులు అందజేశారు.

ప్రశ్నము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవు, ఉన్నది, మీసరియైన సమర్యను మరిచిన్నది మీరు తెలుసుకోగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగుఒకపుష్పము పేరుగాన్నా, మీరువ్రాయుతేదీ, వేళవివరములన్నూ, సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసివంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితము మూలంగా మేముగుణించి, మీరు కార్డు వ్రాసి తేదీలగా యతు 12మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వివాహమార్గములో మీకు జయముకలుగునో, ఉద్యోగం విషయంలో వంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయం, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖం, సంతానం, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మికద్రవ్యలాభం మొదలగువానినిగురించిప్రశ్నం గా మూడవారీగా వ్రాసి రు. 1.25 పైసలకు మాత్రము వి.పి.గా పంపగలం. (వి.పి చార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతియేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మామూలుపైన పంపబడును. మేమువంపిన భోగట్టా మీకుతృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DEV DUTT SHASTRI. Raj Jyothishi (A.P.) P.O. Beas (Amritsar).



ఇప్పుడు ధారాళముగా లభించును

స్వచ్ఛమైన కర్పూరము

5 బిళ్లల.

గల సెలోఫోను చుట్టలలో లభిస్తున్నవి.

తయారు చేయువారు:

కేంఫర్ అండ్ అలైడ్ ప్రోడక్ట్స్, లిమిటెడ్.

ఫేక్టరీ. క్లక్టర్‌బక్ గంజి, అలెప్పి (ఉ. ప)



ద్వితీయ పారిశ్రామిక ప్రదర్శనము

విజయవాడ-1966

మునిసిపల్ స్టేడియం గ్రౌండ్స్‌లో

గౌరవనీయులు డా॥ ఎం. చెన్నారెడ్డి,

ఆర్థిక & పరిశ్రమల శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వారిచే

24.2 1966 (గురువారం) సాయంత్రం 5గంటలకు

ప్రారంభించబడును

ప్రదర్శన వేళలు: రోజూ సాయంత్రము 4 30 గంటలనుండి

రాత్రి 10 00 గంటల వరకు.

ఫోన్ : 2523 – ప్రదర్శన కార్యాలయము.

(సం) బి. రవీంద్రనాథ్,

సెక్రటరీ.

పారిశ్రామిక ప్రదర్శనము, విజయవాడ



టివియస్ వారిచే అమ్మబడతాయి

-ఇవి దీర్ఘకాల పరీక్ష చేయబడిన ఆటో విడిభాగాలు

ప్రత్యక్షంగా ఉపయోగంలో నిలువగలవని నిరూపించ బడిన వాటినే టివియస్ వారు అమ్ముతారని మోటారు, బస్ స్వంత దారులకు తెలుసు. వారు అమ్మే విడిభాగాలు ఇతర బ్రాండు వాటికంటె చాలా ఎక్కువగా ప్రతి సంవత్సరం అమ్ముడు పోతున్నాయంటే ఆశ్చర్యం లేదు మీ నిర్వహణ ఖర్చులను తగ్గించుకోండి; బాగా పరీక్ష చేయబడి టివియస్ వారు అమ్మే విశిష్టమైన విడిభాగాలను ఉపయోగించండి




టివియస్ వారు అమ్మే నమ్మకమైన విడిభాగాలు:

Standard Battery | FERODO Brake Linings | MICO Fuel Injection Pumps
BORG & BECK Clutch Spares | W/L Commercial Wheels | CD TVS Air-assisted brakes
TRANSO VALVES | KAP AUTO PARTS | DENSO
DOLON Timing Chains | FRITZ Filter Elements | Fenner Fan Belts
The Red Ends | Gaskets and Radiators | allite Bulbs
ABC Bearings | Fin-Flex Cables | Horns
NBC Bearings | Sunfit Machined Auto Parts | TEX Wiper arms and Blades
SIRUBBER Rubber parts | AP Accurate products | Ferrous and non-ferrous castings

TVS

టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మదురై . తిరుచి . తిరునల్వేలి . పుదుక్కోట్టై . సేలం . కోయంబత్తూరు . ట్రివేండ్రమ్

సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు . బెంగళూరు . సికింద్రాబాదు (A.P.)

మద్రాస్ ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు . బెంగళూరు

IWT-TVS-


# శ్రీకాకుళం, విశాఖజిల్లాలలో నీటిపారుదల పథకాల అమలు

## రెండేసి కోట్లు కేటాయించాలని ఉభయజిల్లాల శాసనసభ్యుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19: శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాల్లో కొత్త నీటి పారుదల అమలు చేయడానికి ప్రస్తుతం అమలు జరుగుతున్న వాటిని పూర్తి చేయడానికి జిల్లాకు రెండుకోట్ల రూపాయలంతున కేటాయించాలని యీ ఉభయజిల్లాలకు చెందిన శాసనసభ్యులు నేడు ఇక్కడ గాంధి భవన్‌లో సమావేశమై రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తిమ్మారెడ్డి యీ సభకు అధ్యక్షత వహించారు.

ఈ రెండు జిల్లాలలోను లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల అమలుకు, గొట్టపు బావులత్రవ్వడానికి గల అవకాశాలను గురించి సభ్యులు చర్చించారు.

విశాఖపట్టణం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాలు మూడింటినీ వేరువేరు ఆహార మండలాలుగా ఏర్పాటు చేయాలని వక్తలు సూచించారు.

శ్రీయుతులు లగడపాటి రాజగోపాల్, కీలం సిద్ధారెడ్డి, చేగొండి బాలిరెడ్డి ప్రభృతులు యీ సమావేశంలో పాల్గొన్నారు.

## అమలాపురం తాలూకా బెల్లం పరిశ్రమ సంఘం

అమలాపురం, ఫిబ్రవరి 19: అమలాపురం తాలూకా బెల్లం పరిశ్రమ సంఘానికి సి. టి. వో. శ్రీ ఆర్. శ్రీనివాస్ నిన్న ప్రారంభోత్సవం చేశారు. సంఘం అధ్యక్షుడు శ్రీ కె. బాపిరాజు స్వాగతం చెప్పారు. పురపాలక సంఘం మాజీ సభ్యులు శ్రీ కె. వెంకటరత్నం, శ్రీ కలవకొలను కృష్ణమూర్తి ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ గోకులపు సూర్యం వందన సమర్పణ చేశారు.

సర్వశ్రీ టి.వి.ఎస్. ఆచారి (ఎ. సి. టి. వో.) సంబూరి గంగాధరశర్మ, పల్లా శ్రీరాములు ప్రభృతులు హాజరయ్యారు. 1966 సం పత్సరానికి ఈ శ్రేణి వారిలో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

సర్వశ్రీ కలవకొలను బాపిరాజు (అధ్యక్షుడు) అ